## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:131 | శనివారం డిసెంబర్ 6 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ




- షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టాం
- జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం
- లోకేశ్ ఏరికోరి విద్యాశాఖ తీసుకున్నాడు
- భామిని పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో చంద్రబాబు



పార్వతీపురం,డిసెంబర్5(ఆర్ఎన్ఎ): చదువులో వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్థవ్యస్తం చేశారని.. ఆ పరిస్థితిని తమ ప్రభుత్వంలో చక్కదిద్దామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో స్పష్టమైన విధానంతో ముందుకెళ్తున్నామని వివరించారు.స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చదివారని.. రాష్ట్రంలోని విద్యార్థులను కూడా అదే స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. లోకేశ్ కోసం తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని చెప్పుకొచ్చారు. ఏపీ విద్యశాఖలో నూతన ఒరవడి సృష్టిస్తానని లోకేశ్ అన్నారని. పేజి 2లో ▶



## భారత్‌తో బంధం మరింత బలోపేతం

- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- సొంత కరెన్సీలతో వ్యాపారానికి చేరువగా ఉన్నాం
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలసి నడుస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం
- మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్

టెర్రరిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్–రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు.

పేజి 2లో ▶

## పలు రోజుల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

### రద్దీ దృష్ట్యా టిటిడి కీలక నిర్ణయం




## సీఎం రేవంత్ ఆదేశిస్తే రాజీనామా: ఎమ్మెల్యే దానం నాగేందర్

హైదరాబాద్: ఎన్నికల్లో ఫైట్ చేయడం, గెలవడం తన రక్తంలోనే ఉందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని హిమాయత్‌నగర్, నారాయణగూడలో రూ. 1.40కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ, రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అనర్హత వేటు అంశంపై దానం స్పందించారు.

పేజి 2లో ▶



## గురువును దైవంగా భావించే సంస్కృతి మనది

- మనపై ఉపాధ్యాయుల ప్రభావమే ఎక్కువ
- చదువుకు మీడియం అడ్డంకి కాదు
- చిలకలూరిపేట పేరెంట్స్ మీట్‌లో పవన్ కళ్యాణ్

గురువును దైవంగా భావించే అరుదైన సంస్కృతి మనదని, తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులే మనల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. చదువు చాలా బలమైన ఆయుధమని, లక్ష మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఏ మాధ్యమంలో చదివామనేది ముఖ్యం కాదని.. విభిన్న అంశాలపై పట్టు సాధించడం ముఖ్యమని సూచించారు. అబ్దుల్ కలాం వంటి వారు తమిళ మాధ్యమంలో చదివి మిసైల్ మ్యాన్‌గా, రాష్టపతిగా ఎదిగారని గుర్తుచేశారు. చిలకలూరిపేట ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. పేజి 2లో ▶



## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

- అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్థుల నివాసాలు
- హిల్ట్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు.

పేజి 2లో ▶



## శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల ఆందోళన

- ఇండిగో విమానాల రద్దుతో ప్రయాణికుల ఆగ్రహం
- ఎపి మంత్రి పార్థసారథి చొరవతో అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమానం

ఇండిగో విమానాల రాకపోకలను నిలిపేయడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తం 92 విమానాలు రద్దు చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇందులో శంషాబాద్‌కు రావాల్సినవి 43, ఇక్కడి నుంచి వెళ్లాల్సినవి 49 ఉన్నాయి. పేజి 2లో ▶



# రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా

ప్రధానిని, కేంద్రమంత్రులను కలుస్తూనే ఉంటా
నిధులు, అనుమతుల కోసం సిఎంగా నా బాధ్యత
నాకు ఓపిక ఉంది..కొట్లాడే దమ్ముంది
నర్సంపేట సభలో సిఎం సంచలన వ్యాఖ్యలు



ఢిల్లీ పర్యటనలు, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలవడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. సిఎంగా ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలవడం ధర్మమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా. నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను. రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత అన్నారు. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు ఓపిక ఉంది. వయసుంది. విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుందని సిఎం రేవంత్ అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క–సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, దాశరథి కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహరావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది. నిలబెడుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని.. ఒకవైపు రైతులు, మరోవైపు మహిళలు, ఇంకోవైపు యువత కోసం కార్యక్రమాలు చేపట్టింది. యువత కోసం ఉద్యోగ నియాకాలు చేపట్టాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోపే 61 వేల ఉద్యోగాలిచ్చాం. ఇంకా 40 వేల ఉద్యోగాలిచ్చే పక్రియ మొదలవుతుంది. అభివృద్ధిపథంలో సాగాలంటే ఎడ్యుకేషన్,ఇరిగేషన్,కమ్యునికేషన్ అత్యంత కీలకమని, ఆయా రంగాల్లో లక్ష్యాలను సాధించడానికి ఈ నెల 8, 9, తేదీల్లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నాం అని వివరించారు. హైదరాబాద్‌తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలి. పక్క రాష్టాల్లో నాలుగైదు విమానాశ్రయాలుంటే, తెలంగాణలో ఒక్కటి మాత్రమే ఉంది. పదేండ్లలో వీటి గురించి పట్టించుకోలేదు. కనీసం రోడ్లు వేయలేదు. డిసెంబర్ ఆఖరునాటికి భూ సేకరణ పూర్తి చేసి మార్చి 31 లోపు వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం అన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సమ్మక్క, సారలమ్మ మందిరం అద్భుతంగా నిర్మాణమవుతోందని, అదే తరహాలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ప్రతి మారుమూల తండాకు రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో ఏ గ్రామానికీ రోడ్డు లేదన్న మాట వినదలచుకోలేదని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 20 వేల కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నాం. ప్రతి గూడెం నుంచి మండల కేంద్రానికి, ప్రతి
మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసలు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు వేస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఉచిత బస్సు సౌకర్యం, సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్, బస్సులకు యజమానులుగా.. ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు.
ఇంటి ఆడబిడ్డకు చీరె పెట్టడం ఒక సంప్రదాయం. ఇంట్లో సొంత సోదరుడి తరహాలో ప్రతి ఏటా సారె పండుగ చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది ఆడబిడ్డలకు చీర అందిస్తున్నాం. రాష్ట్రంలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరె చేరాలి. రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ కూడా నాకు చీర రాలేదని అనొద్దు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తయ్యాక, మార్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ, మున్సిపాలిటీల్లో చీరె అందజేస్తాం. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోందన్నారు.

# సీఎం రేవంత్ ఆదేశిస్తే రాజీనామా: ఎమ్మెల్యే దానం నాగేందర్

మొదటి పేజీ తరువాయి

"రాజీనామా ప్రస్తావన ఇంకా రాలేదు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. నాకు ఎన్నికలు కొత్త కాదు.. ఇప్పటికి 11 సార్లు కొట్లాడిన చరిత్ర ఉంది. అనర్హత అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. నా వాదనలు వినిపిస్తాను. రేవంత్‌రెడ్డి మరో పదేళ్లు సీఎంగా కొనసాగితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. రైజింగ్ తెలంగాణ కోసం తలపెట్టిన గ్లోబల్ సమ్మిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా నిర్వహిస్తుంది" అని దానం నాగేందర్ అన్నారు.

# గురువును దైవంగా భావించే సంస్కృతి మనది

మొదటి పేజీ తరువాయి

కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అద్భుతమని డిప్యూటీ సీఎం ప్రసంసించారు. మైలవరపు కృష్ణ తేజ తాతగారు గుండయ్య పేరుతో కూడలి ఉండటం
ఆయన సేవా నిరతిని గుర్తు చేసిందన్నారు. అప్పట్లో పెద్దలు పాఠశాలలకు స్థలాలు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు కొందరు స్థలాలు లాక్కుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ పలు కీలక విషయాల గురించి మాట్లాడారు. పిఠాపురంలో విద్యార్థుల మధ్య చిన్న గొడవను కులాలకు అంటగట్టారని మండిపడ్డారు. కేరళలో తల్లిదండ్రుల సంఘాలు చాలా బలంగా ఉంటాయని, క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాల కారణంగా పిల్లల బలాబలాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం 67 లక్షల మందికి అందించినట్లు తెలిపారు. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చాలా అద్భుతంగా ఉందని, వారు తయారు చేసిన పరికరాలు నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ క్రీడా మైదానం సరిపోవడం లేదని విద్యార్థులు తన దృష్టికి తెచ్చారని, క్రీడా మైదానం సమకూర్చే విషయం విద్యాశాఖ ఉన్నతాధికారులు పరిశీలించాలని అన్నారు. గ్రంథాలయంలో పిల్లల సంఖ్యకు సరిపడా పుస్తకాలు లేవని, తన వైపు నుంచి పూర్తి స్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేసి పుస్తకాలు అందిస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. పిల్లల ఆలోచనలు మెరుగు పర్చటానికి లైబ్రరీ ఎంతో అవసరమని, ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు జనసేన నేతలు, కార్యకర్తలు చేయూత అందించాలని కోరారు. పాఠశాలలో పది కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని, తన వైపు నుంచి 25 కంప్యూటర్లు పంపిస్తానని స్పష్టం చేశారు. బాలికలకు ఆత్మరక్షణ విద్య చాలా ముఖ్యమన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టికాహారం చాలా అవసరమని వివరించారు. చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన అంశాలు తనన్ను ఇప్పుడు బలంగా నిలబెట్టాయన్నారు. విద్యార్థులను భవిష్యత్తు కోసం తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు.మన జీవితాలను మార్చిన శాస్త్రవేత్తలను గుర్తు పెట్టుకుని గౌరవించటం తన తల్లి నుంచి నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి ఉంటుందని వ్యాఖ్యానించారు. బూతులు మాట్లాడే రాజకీయ నాయకులను పట్టించుకోవద్దని, సినిమా కూడా చిన్న వినోదం మాత్రమేనని అన్నారు. మీ ఆలోచనలు, ప్రవర్తన మన దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తాయన్నారు. స్థలాలు లాక్కునే వారి వల్లే పిల్లలకు క్రీడా మైదానాలు దొరకటం లేదని, స్కూల్ గ్రౌండ్ ఏర్పాటు విషయం అధికారులు త్వరగా ఆలోచించాలని సూచించారు. ఈ క్రమంలోనే, మాదకద్రవ్యాలతో తీవ్ర అనర్థం జరుగుతుందని, యువత అటు వైపు అస్సలు చూడొద్దని కోరారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పోలీసులు దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. గుంటూరు శేషేంద్ర శర్మ విద్యార్థుల భవిష్యత్తుపై రాసిన మాటలు స్ఫూర్తినిచ్చాయన్నారు. మనం సంపాదించినవి పోవచ్చు.. కానీ చదువు, జ్ఞానం ఎప్పటికి పోవని, వాటిని ఎవరూ దొంగిలించలేరని పేర్కొన్నారు. స్వయం వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పాఠాలు చెబితే ఎందరో సమర్థులు తయారవుతారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

# భారత్‌తో బంధం మరింత బలోపేతం

మొదటి పేజీ తరువాయి



భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్– రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్–రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకారాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్– యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్–రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులుతున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు.
మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్– రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

# శంషాబాద్ విమనాశ్రయంలో ప్రయాణికుల ఆందోళన

మొదటి పేజీ తరువాయి

ముందుగా బుక్ చేసుకున్న సర్వీసుల రద్దుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్‌ఇన్ అయిన తర్వాత రద్దు సమాచారం ఇవ్వడంపై నిరసన తెలిపారు. మరోవైపు విశాఖ నుంచి 8 ఇండిగో విమాన సర్వీసులు రద్దు చేశారు. వీటిలో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్‌కు వెళ్లాల్సినవి ఉన్నాయి.
ఏపీ మంత్రి పార్థసారథి జోక్యంతో శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమాన సదుపాయాన్ని కల్పించారు. అంతకుముందు విజయవాడ వెళ్లేందుకు శంషాబాద్‌లో ఇండిగో విమానం కోసం పార్థసారథి వేచి ఉన్నారు. అయ్యప్ప భక్తులు ప్రయాణించే విమానం ఆలస్యంపై అడిగి తెలుసుకున్నారు. వారి ఆందోళనను గమనించి స్వయంగా కేంద్రమంత్రి రామ్మోహన్‌తో మాట్లాడారు. శబరిమలకు విమాన సర్వీసు ఏర్పాటు చేయించారు. విజయవాడకు వెళ్లాల్సిన విమానం మిస్ కావడంతో మంత్రి పార్థసారథి రోడ్డు మార్గంలో బయలుదేరారు. తమకోసం శ్రమపడి ప్రయాణ సదుపాయం కల్పించిన ఆయనకు అయ్యప్ప భక్తులు ధన్యవాదాలు తెలిపారు. ఇకపోతే దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమానాల రద్దు పరంపర కొనసాగుతున్నది. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలతో వరుసగా మూడో రోజూ పెద్ద సంఖ్యలో సర్వీసులు నిలిచిపోయాయి. శుక్రవారం మొత్తం 500కుపైగా విమానాలను సంస్థ రద్దు చేసింది. దీంతో ఎయిర్‌పోర్టుల్లో ఇండిగో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బోర్డింగ్ పక్రియ ముగిసి 12 గంటలవుతున్నా తాము వెళ్లాల్సిన విమానానికి సంబంధించిన ఎలాంటి సమాచారం

# వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ




మొదటి పేజీ తరువాయి

ఈ విషయంలో తాను ఆశీర్వదించానని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్‌ను శుక్రవారం నిర్వహించారు. మన్యం జిల్లా బామినిలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వంలో అత్యాధునిక విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు పెంపొందించడానికి విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వారి ద్వారా దశల వారిగా.. ఉపాధ్యాయులు అందరికీ.. ప్రపంచ స్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురి చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను గౌరవించడమే ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకువస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్రా నినాదంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలు, ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి, ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుతారని తాను ఆశిస్తున్నానని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో వినూత్నమైన మార్పులు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తీసుకువచ్చారని కొనియాడారు. ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నారని.. నూతన ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలు అంటే తనకు చాలా ఇష్టమని.. అందుకే సీఎం చంద్రబాబును అడిగి విద్యాశాఖను తీసుకున్నానని ప్రస్తావించారు. తనకు పేరెంట్స్ మీటింగ్స్ అంటే చాలా భయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి విద్యార్థి దశను ప్రస్తావించారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా రచయిత కారా మాస్టరు (కాళీపట్నం రామారావు) సేవలను కొనియాడారు. తాను చదువుకున్నప్పుడు ఎప్పుడూ తన తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు రాలేదని చెప్పుకొచ్చారు. పిల్లలు, తల్లిదండ్రుల త్యాగాలను మరవకూడదని సూచించారు. తల్లి ప్రేమ, తండ్రి త్యాగం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. తల్లికి చెప్పలేని ఏ పని కూడా చేయకూడదని సూచించారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. పాఠ్యపుస్తకాల్లోనూ.. కవర్ పేజీల్లో ఎక్కడ కూడా మహిళలు ఇంటి పని చేస్తున్న చిత్రాలు ప్రచురించకుండా తగ్గించామని చెప్పుకొచ్చారు. 906 పాఠశాలల్లో అనేక విద్యా సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత తీసుకువచ్చామని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా పిల్లల ప్రగతి, హాజరు, ఇతర విషయాలన్నీ తల్లిదండ్రులు తెలుసుకునే సదుపాయం కల్పించామని వివరించారు. 2029 నాటికి ఏపీలో విద్యావ్యవస్థను దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# పలు రోజుల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

మొదటి పేజీ తరువాయి

తిరుమల తిరుపతి దేవస్థానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. శ్రీవారి దర్శనానికి సుమారుగా 15 గంటల సమయం పడుతోంది. భక్తుల రద్దీ, పర్వ దినాల నేపథ్యంలో డిసెంబరు, జనవరిలో పలు రోజులు వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. ఈ మేరకు టీటీడీ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది.
డిసెంబరు 23వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో డిసెంబరు 29, 30వ తేదీల నుంచి జనవరి 8వ తేదీ వరకు వీఐపీ బ్రేక్ దర్శనాలను నిలిపివేసింది. అలాగే జనవరి 25వ తేదీన రథసప్తమి దృష్ట్యా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ రోజుల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖల స్వీకరణ రద్దు చేసినట్లు టీటీడీ స్పష్టం చేసింది. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని సూచించింది.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గగత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. హిల్ట్‌పాలసీ పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన సరిచూసుకోవాలి,

**●ప్రత్యేక అధికారులు ఎన్నికల విధులను గమనిస్తూ ఉండాలి,**

**●ప్రణాళిక ప్రకారం ఎన్నికల నిబంధనాలను అమలు చేయాలి,**

**●జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 5**

మహబూబాబాద్ జిల్లా,
గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ జిల్లాలో పక్క పకడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులతో కలిసి ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇప్పటికే ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం అన్ని చర్యలు తీసుకొని ముందుకు సాగడం జరుగుతుందని ప్రతి ఒక్కరి విధులను వారికి తెలిసే విధంగా పలు శిక్షణ తరగతులు మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించడం జరిగిందని, ప్రతిదీ పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు.

జిల్లా సీనియర్ అధికారులు మండలాలకు ప్రత్యేక అధికారులుగా ఉన్న వారి వారి మండలాలలో ఎన్నికల విధులు నిర్వహించే రూట్ మ్యాప్ ప్రకారం అన్ని సరిచూసుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు టాయిలెట్స్, త్రాగునీరు, విద్యుత్, కాంపౌండ్ వాల్, ర్యాంప్, తదితర సౌకర్యాలను ముందే సరి చూసుకోవాలని అన్నారు.

ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించాలని సూచించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రవాణా పోస్టల్ బ్యాలెట్, తదితర ఎన్నికలకు సంబంధించిన ప్రతి పనిని ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం పక్కాగా నిర్వహించాలని తెలిపారు.

పోలీస్,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్లు, సంబంధిత శాఖల వారందరూ ప్రోటోకాల్ ప్రకారం సమన్వయంతో కలిసి ఎన్నికల విజయవంతనికి కృషి చేయాలన్నారు. వెబ్ కాస్టింగ్, స్ట్రాంగ్ రూమ్స్, మైక్రో అబ్జర్వర్ ట్రైనింగ్స్, తదితర సిబ్బందికి మిగిలిన శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, అన్ని విభాగాల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధానమంత్రిని చేసేంతవరకు గ్రామస్థాయి నుండి బలోపేతం....

**●కాంగ్రెస్ పార్టీ లో కష్ట వారికి తగిన గుర్తింపు ఉంటది....**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

రాహుల్ గాంధీ ప్రధానమంత్రిని చేసేంతవరకు గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడాలి. నిరాశకు గురి కావొద్దు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ అని పిలుపు

హైదరాబాద్ ఎమ్మెల్యే కోటర్స్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జ్ శ్రీ మీనాక్షి నటరాజన్ ఏఐసీసీ సెక్రెటరీ లో శ్రీ విశ్వనాథన్ శ్రీ సచిన్ సౌత్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పదవి కోసం దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను సమన్యాయం పరచడం కొరకు పార్టీని బలోపేతం చేయడానికి చేస్తున్న కృషిలో భాగంగా తెలంగాణ ఇన్చార్జ్ శ్రీ మీనాక్షి నటరాజ్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పిలిపించుకొని సమావేశమై మాట్లాడుతూ ఈ దేశ సమైక్యత



కోసం ఈ దేశ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ త్యాగాలు చేసి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశ ఐక్యత కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషిని మనమంతా ఆయనకు అండగా ఉండే అట్టడుగు బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండాలని దానికోసం మీరు గ్రామీణ స్థాయిలో గతంలో మీరు కష్టపడ్డ పని తీరును అభినందిస్తూ మునుముందుగా కూడా నిరాశ పడకుండా నిస్వార్థంగా దేశ సమైక్యత కోసం పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజా సమస్యలు పరిష్కరించుకుంటూ ప్రజల మధ్యలో ఉంటూ భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ గారిని చేసేంతవరకు నిరంతరం మీరు శ్రమించాలని మీనాక్షి నటరాజన్ పిలుపునివ్వడం జరిగింది మీకు సరైన సమయంలో సరైన గుర్తింపు ఉంటుందని మీనాక్షి నటరాజ్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్ మాజీ కౌన్సిలర్ రాచమల్ల రమేష్ పడిగెల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా నాగపురి సువర్ణ కృష్ణ ముదిరాజ్
# నన్ను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి నా ధ్యేయం....

**●నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.....**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి మండలంలో హనుమ పురం గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థిగా నాగపురి సువర్ణ కృష్ణ ముదిరాజ్ సర్పంచ్ అభ్యర్థిగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల అక్కాచెల్లెళ్ల అన్నదమ్ములకు నేను హనుమపురం గ్రామం నాగపూరీ సువర్ణ కృష్ణ ముదిరాజ్ సర్పంచ్ గా పోటీ చేయుచున్నాను నాకు ఎలాంటి ఆశలు లేవు గ్రామ అభివృద్ధి అని నాకు ఎలాంటి కోరికలవు నాకు ఎలాంటి సంపాదన ఆశలు లేవు గ్రామ ప్రజలు సేవ చేయడమే నా కోరిక నా




ఆశయం సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగుతున్నాను గతంలో ఎన్నో ఏళ్లుగా వార్డు మెంబర్ గా అభివృద్ధికి కృషి చేశాను అని అన్నారు నన్ను సర్పంచిగా నన్ను మీ అందరి ఆశీర్వాదాలు ఉంచి నాపై మమ్మల్ని గ్రామపంచాయతీ సర్పంచిగా ఆశీర్వదించి మీ అమూల్యమైన సపోర్టును అందిస్తారని ఆశిస్తున్నాను మీ శ్రేయోభిలాషి నాగపురి సువర్ణ కృష్ణ ముదిరాజ్
సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్తానని ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాభివృద్ధికి కృషి చేస్తూ రాబోయే ఐదు సంవత్సరాలు గ్రామమును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని మీ అందరి సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నాను గ్రామ అభివృద్ధి పదములు ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

# కురవి మండలం ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ నూతన కమిటీ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 5**

మహబూబాబాద్ జిల్లా
కురవి మండలం నూతన ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ కమిటీ ప్రకటన
మహబూబాద్ జిల్లా, కురవి మండలం గ్రామాల పెద్దలు మరియు యువకులు మస్జిద్ అబూ తల్హా లో సమావేశం అవ్వడం జరిగింది.
ఈ సమావేశ అధ్యక్షత అడ్వకేట్ సాదిక్ షేక్ (సొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి మరియు న్యాయ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు, ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ వాహెద్, న్యూ జనరేషన్ కిడ్స్ స్కూల్ కరెస్పాండెంట్ అబ్దుల్ అజీమ్ ల పర్యవేక్షణలో జరిగింది
ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలు , అభివృద్ధి, మత సామరస్యం, ప్రజాస్వామ్య వాదం, రాజ్యాంగవాదం, సామాజిక దురాచారాలు , ప్రజాసంక్షేమం లాంటి అంశాల పై



రాజకీయాలకు కుల మతాలకు అతీతంగా సేవ మరియు పోరాటం సాగించడానికి ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ కమిటీ ను ఏర్పాటు చేయడం జరిగింది. నూతన కమిటీ సభ్యులను పెద్దల ప్రతిపాదనల తో ఎన్నుకోవడం జరిగింది.
కురవి మండలం ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు గా షేక్ రహీం, ఉపాధ్యక్షులు గా షేక్ యూనుస్, షేక్ కమాల్ ఉద్దీన్, సయ్యద్ ఖాజా ప్రధాన కార్యదర్శి: మహమ్మద్ షా నవాజ్ సహాయ కార్యదర్శులు : హాఫిజ్ షేక్ గఫ్ఫార్ షేక్ ముస్తఫా కోశాధికారి: షేక్ మెహ్ మూద్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా: షేక్ ఖాజా, మొయినుద్దీన్ షేక్ రషీద్
సయ్యద్ అఫ్జల్, షేక్ గయాస్, షేక్ ఇంతియాజ్, షేక్ ఉమర్ లను ఎన్నుకోవడం జరిగింది
త్వరలో నూతన కమిటీ ఆఫీస్ ఏర్పాటు తో పాటు,క్షేత్రస్థాయి లో పర్యటనలు చేస్తూ సిస్టమ్ లో భాగం అవుతూ సమస్యల పరిష్కారం హక్కుల సాధన కొరకు పని చేయడం జరుగుతుంది అని అడ్వకేట్ సాదిక్ షేక్ తెలిపారు

# బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి డిసెంబర్ 6**



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు
కెపిహెచ్బి డివిజన్లోని గోపాల్ నగర్ లోని 80 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పది ఏళ్ళ కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నియోజకవర్గంలోని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసుకున్నామని. ఎక్కడికి అక్కడ బీటీ రోడ్లు సిసి రోడ్లు. ఓపెన్ జిమ్ము పార్కులు, ఇండోర్ స్టేడియంలు,అండర్పాస్ బ్రిడ్జిలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని గుర్తు చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరైన పనులు కూడా పెండింగ్లో పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నికన నూతన పాలకవర్గాన్ని శాలువాతో సత్కరించి అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు

**జగిత్యాల డిసెంబర్ 05 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

సారంగాపూర్ మండల భీం రెడ్డి గూడెం,నాయకపు గూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ పూర్తయి సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులకు ఒక్కో నామినేషన్ రాగా నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఈరోజు జగిత్యాలలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా నూతన పాలకవర్గం సర్పంచ్ ఉప సర్పంచ్,వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్





ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి,సర్పంచ్ లు మైనేని ప్రమీల నరేష్,నాయకపు గూడెం సర్పంచ్ కొత్తూరు పుష్ప నాథ్,ఉప సర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు,మాజీ ఎంపిటిసి లక్ష్మణ్ ,నాయకులు శేఖర్ గౌడ్,జగన్ మహేష్, అంజి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నా తుది శ్వాస ఉన్నంత వరకు పర్యావరణ పరిరక్షణ కోసమే నా జీవితం అంకితం!

**హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న.....**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 5**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పెబాలాజీ గార్డెన్ ల్లో భాషిపాక రాములు లక్ష్మి దంపతుల కుమారుడు భాషిపాక రాజ్ కుమార్. సంపూర్ణ పెల్లి రోజు సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపి షో మొక్కలు బహుకరించారు.
ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.......ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రాబోయే భావితరాలకు కోసం నా జీవితం చేసి అంతరించి పోతున్న జీవవైవిధ్యాన్ని పరిరక్షించేందుకు నా భాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నాను. మీరు కూడా మీ వంతు కృషి చెయ్యాలని అన్నారు. మీకు టైమ్ లేకుంటే మాకు చెప్పితే మీ పేరుతో మేము మొక్కలు నటుతమని తెలిపారు.అలాగే ప్లాస్టిక్ కవర్లు నిషేధించాలని ఏ పంక్షన్ కు వెళ్లిన ప్లేటు గ్లాసు తీసుకుని పోయే ఒక సంప్రదాయాన్ని పాటించి దానిని కొనసాగిస్తున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కార్యవర్గం మరియు కుటుంభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# తాజ్పూర్ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...

- గ్రామ అభివృద్ధి చెయ్యడమే నా లక్ష్యం....
- గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటా... ఒరుగంటి లక్ష్మి అంజయ్య గౌడ్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**




భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఒరుగంటి లక్ష్మీ అంజనేయులు గౌడ్ సర్పంచిగా బలపరచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజ్పూర్ గ్రామ ప్రజలు అక్క చెల్లెలు అన్నదమ్ములు నేను తాజ్ పూర్ గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్నాను నాకు ఎలాంటి ఆశలు లేవు గ్రామ అభివృద్ధి నా దేయమని గ్రామ ప్రజలకు సేవ చేయడమే నా కోరిక నా ఆశయం సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో దిగుతున్నానని గ్రామ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలతో చేస్తున్నానని తెలిపారు నన్ను సర్పంచ్ గా నన్ను మీ అందరి ఆశీర్వాదలు ఉంచి నాపై మమ్మల్ని గ్రామపంచాయతీ సర్పంచిగా ఆశీర్వదించి మీ అమూల్యమైన సపోర్టును అందిస్తారని ఆశిస్తున్నాను మీ శ్రేయోభిలాషి ఒరుగంటి లక్ష్మి అంజనేయులు గౌడ్ గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధి గ్రామంలో ఉన్న సమస్యలను ఇంతగానో కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ అధికారంలో ఉంది గ్రామాన్ని ఇంకెంత అభివృద్ధి పథంలో నడిపిస్తాను ఒక్కసారి ఆలోచించండి ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తూ రాబోయే ఐదు సంవత్సరాలు మండలంలోని తాజ్ పూర్ గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు కృత నిశ్చయంతో ఉన్నానను కావున మీ అందరి సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నాను గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధికి నిధులు కేటాయించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రీలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నాగయ్య , బొమ్మరపు బాలరాజ్ , ఒరుగంటి బాలయ్య బి నరసింహ ఒరుగంటి శీను రాజు ప్రదీప్ ప్రతిక్ ఒరుగంటి ముత్తయ్య జంగయ్య సందర్భంగా గ్రామంలో ఉత్సాహ వాతావరణం నెలకొనగా, కాంగ్రెస్ అభ్యర్థి విజయంపై కార్యకర్తల్లో విశ్వాసం వ్యక్తమవుతోంది. తెలిపారు.

# మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేసిన రెండు పడకల డిగ్నిటీ హౌసింగ్ ప్రెస్ క్లబ్ సభ్యులు

**మేడ్చల, 04 డిసెంబర్, జనసముద్రం న్యూస్**



మేడ్చల్ జిల్లా, అహ్మద్‌గూడ రెండు పడకల డిగ్నిటీ హౌసింగ్ కాలనీ నివాసులు, అహ్మద్‌గూడ ప్రెస్ క్లబ్ సభ్యులు శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ ని కలుసుకొని ,రెండు పడకల కాలనీలో జిమ్ %ు% పిల్లల ఆట వస్తువులు ఏర్పాటుకు గాను కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ రెండు పడకల కాలనీలో మూడు ప్రధాన సమస్యలు ఎస్టిపి, లబ్ధిదారుల నుండి మెయింటెనెన్స్ వసూళ్లు, బ్లాక్ లల్లో జనరేటర్ల ఏర్పాటును క్షుణ్ణంగా పరిశీలించాలని, సమస్యలపై తక్షణ చర్య కోరుతూ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు .కారిక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సందీప్, వినోద్ కుమార్, శివ, బ్లాక్ అధ్యక్షుడు పెంటయ్య, వెంకటేష్ , లీగల్ అడ్వయిసర్ వెను, అనురాధ, శకుంతల, రోజా లక్ష్మి పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

**జనసముద్రం న్యూస్ కోహెడ డిసెంబర్ 5: ( కోహెడ ప్రసాదరావు)**



2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు - 2025 ప్రక్రియలో భాగంగా శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కె హైమావతి జిల్లాలో పలు ప్రాంతాలను పర్యటించారు.

జిల్లాలోని 9 మండలాల్లో మూడవ విడత నామినేషన్ల దాఖలు చివరి రోజు కావడంతో పరిస్థితిని సమీక్షించేందుకుగాను అలాగే అధికారులకు తగు సూచనలు అందజేసేందుకు గాను జిల్లా కలెక్టర్ పలు నామినేషన్ల సెంటర్లను సందర్శించారు.

మద్దూరు మండలంలోని మద్దూరు, రేబర్తి,దుల్మిట్ట మండలంలోనీ బైరాన్ పల్లి, దుల్మిట్ట, కొండాపూర్, అక్కన్న పెట మండలంలో రామవరం గ్రామపంచాయతిల లో నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మద్దూరు క్లస్టర్ లో మద్దూరు, గాగిల్లాపూర్, నర్సాయి పల్లి. రేబర్తి క్లస్టర్ లో రేబర్తి, వంగపల్లి, వల్లాం పట్ల.

బైరాన్ పల్లి క్లస్టర్ లో బైరాన్ పల్లి, బెక్కల్, తోర్నాల,దుల్మిట్ట క్లస్టర్ లోనూ, దుల్మిట్ట, జాలపల్లి, లింగాపూర్. కొండాపూర్ క్లస్టర్ లో కొండాపూర్, కోటిగల్, దుబ్బతండ, హనుమ తండా, రెడ్నాయక్ తండా.

రామవరం క్లస్టర్ లో రామవరం, పోతారం జె, కపూర్ నాయక్ తండా, నందరం, సేవాలాల్ మహరాజ్ తండాగ్రామాల నామినేషన్ స్వీకరిస్తునట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ,

స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి అనుసరిస్తూ జిల్లాలో 3 విడత నామినేషన్ ప్రక్రియ 9 మండలాల్లో శుక్రవారం రోజు ఆఖరు కావున ఆయా క్లస్టర్ లలో ఎక్కువ నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. నామినేషన్లు ఆఖరు రోజు కావున ఆయా క్లస్టర్ ల వద్ద అభ్యర్థుల తాకిడి ఎక్కువగా ఉన్నందున సాయంత్రం 5 వరకు అభ్యర్థులకు సీరియల్ ప్రకారం టోకెన్ లు లైన్ లో ఉంచాలని, 5 తర్వాత ఎవ్వరిని అనుమతించకూడదని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. అర్ ఓ, ఏఅర్ఓ రిజర్వ్ సిబ్బంది తో రెండు లేదా మూడు కౌంటర్ లు పెట్టీ నామినేషన్లు తీసుకోవాలని ఆదేశించారు. క్లస్టర్ లో 100 మీటర్ల చుట్టు గుంపులు గుంపులుగా పబ్లిక్ ఉన్నందున ఆగ్రహం వ్యక్తం చేశారు. నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతించాలని చుట్టూ 100 మీటర్ల మేర ఎలాంటి వాహనాల పార్కింగ్ 144 సెక్షన్ పగడ్బందిగా బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నామిని అభ్యర్థులు ర్యాలీగా ఎక్కువ మందితో క్లస్టర్ కి వస్తె మోడల్ కోడ్ కండక్ట్ ఉల్లంగల కింద అభ్యర్థిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ ను ఫోన్ ద్వారా ఆదేశించారు.

# నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఏసిపి

**జన సముద్రం న్యూస్ కోహెడ డిసెంబర్ 5 : (కోహెడ ప్రసాదరావు)**




సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని పలు గ్రామాల గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను ఏసిపి సదానందం శుక్రవారం పరిశీలించారు.జిల్లా లో మూడవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 లో భాగంగా మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల సమర్పణ కు శుక్రవారం చివరి రోజు కావడంతో, పైగా చాలామంది నామినేషన్లు వేసే అవకాశం ఉన్నందున శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించేందుకుగాను ఏసీపీ సదానందం సందర్శించారు. కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్వాపూర్, శనిగరం, కోహెడ, సముద్రాల గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని హుస్నాబాద్ నియోజకవర్గం పోలీస్ ఏసీబీ సదానందం, సీఐ శ్రీను చైతన్య లు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ ఏసిపి నామినేషన్ స్వీకరణ కేంద్రం ను పరిశీలించి,నామినేషన్ ప్రక్రియను గురించి తెలుసుకొని,పోలీస్ సిబ్బంది కి నామినేషన్ సెంటర్ దగ్గరలో 100మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటాయని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించిన వారిపై, శాంతిభద్రతలకు విఘాతం కల్పించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఏసీపీ సదానంద సీఐ సీను చైతన్య, కోహెడ ఎస్సై అభిలాష్, కానిస్టేబుల్ కొమురయ్య, మురళి వున్నారు.

# ఐ.టి.డి.ఎ. పల్స్ యాప్ ద్వారా విద్యార్థులకు అందించే పౌష్టిక ఆహారంపై పర్యవేక్షణ,

- ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 5,**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఎ.) పరిధిలో గల 4 జిల్లాలు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ లలోని గిరిజన పాఠశాలలలు/ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఐ.టి.డి.ఎ. పల్స్ యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు కామన్ డైట్ మెనూ సక్రమంగా అమలు చేయడానికి యాప్ ను ప్రారంభించడం చేయడం జరిగిందని, ఈ యాప్ ద్వారా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు/ వసతి గృహ సంక్షేమ అధికారులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం ఫోటోలు యాప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు యాప్ ను ఉపయోగించి ఫొటోస్ అప్లోడ్ చేస్తున్నారని, ఈ ఫోటోలు, వివరాలను నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ యాప్ లో ఏవైనా సమస్యలు ఉన్నచో ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని, ఆహారంలో నాణ్యత, పరిశుభ్రతను నిర్ధారించడానికి ఫోటోలను అప్లోడ్ చేసిన తర్వాత రోజు వారీగా ప్రాజెక్టు అధికారి పేషి స్వయంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు/ వసతి గృహ సంక్షేమ అధికారులు "ఎ.ఐ." ద్వారా అప్లోడ్ చేసిన ఆహార పదార్థాలు, నాణ్యతను పర్యవేక్షించడం జరుగుతుందని, వచ్చే విద్యా సంవత్సరం నుండి పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# తుమ్మలూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్..



**మహేశ్వరం, డిసెంబర్ 5, జనసముద్రం న్యూస్:**

తుమ్మలూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తుమ్మ టి అండాలు కృష్ణ యాదవ్ ఆమె నామినేషన్ పాత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేశారు. శుక్రవారం బిజెపి పార్టీ తరఫున అట్టహాసంగా నామినేషన్ ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఆదరించి నన్ను గెలిపిస్తే తుమ్మలూరు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆమె తెలిపారు. తుమ్మలూరు గ్రామ ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ సర్పంచ్ కడారి జంగయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి మద్దిరామిరెడ్డి, బిజెపి నాయకులు విద్యాసాగర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ టౌన్ పరిధిలో పాఠశాల విద్యార్థుల రక్షణ, భద్రతను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ పోలీస్ స్పెషల్ డ్రైవ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 5**



మహబూబాబాద్ టౌన్ ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది స్కూల్ బస్సుల డ్రైవర్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేపట్టారు. విద్యార్థులను తరలించే డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడపకుండా ముందస్తు చర్యగా ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎస్.ఐ తెలిపారు. పరీక్షల్లో ఎవరైనా మద్యం సేవించినట్లు గుర్తించినట్లయితే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, పిల్లల ప్రాణాలకు ప్రమాదం కలిగించే ఏ నిర్లక్ష్యాన్నీ సహించబోమని ట్రాఫిక్ ఎస్.ఐ హెచ్చరించారు.

పాఠశాల బస్సు డ్రైవర్లు నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, పిల్లల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా చూడాలన్నది ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ సూచన.ట్రాఫిక్ కానిస్టేబుల్ భాస్కర్ పాల్గొన్నారు

# ఈవెంట్ మేనేజ్మెంట్ పై శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు

●జిల్లా కలెక్టర్ హైమావతి చేతుల మీదుగా అందజేత

జనసముద్రం న్యూస్ ,కోహెడ, డిసెంబర్ 5 : (కోహెడ ప్రసాదరావు)



సిద్దిపేట జిల్లాకు చెందిన స్వయం సహాయక సంఘా సభ్యులు ఈవెంట్ మేనేజ్మెంట్ పై శిక్షణ పూర్తి చేసుకోవడంతో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను శుక్రవారం అందుకున్నారు.నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ (ఎన్ ఐ టి హెచ్ ఎం) కోర్సు నందు హైద్రాబాద్ లో 5 రోజులు పాటు సదరు మహిళలు శిక్షణ తీసుకోవడం జరిగింది. సిద్దిపేట జిల్లా నుండి 6 గురు స్వయం సహాయక సభ్యులు బి. బాలలక్ష్మి, ఎ. మంజుల, జి. శ్వేతా కళ, ఎం భూలక్ష్మి, జె. శిరీష, లావణ్య ఈవెంట్ మేనేజ్మెంట్ సంబంధించి పలు రకాల యూనిట్లకు శిక్షణ తీసుకోవడం జరిగింది. ఈ యూనిట్ లలో శిక్షణ పొందిన మహిళలు వారి ఉపాధి నిమిత్తం బారసాలా నుండి మొదలుకొని వివాహం ల వరకు అన్ని శుభకర్యాలకు చేస్తారు. శిక్షణ పొందిన మహిళలకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటల్ మేనేజ్మెంట్ (ఎన్ ఐ టి హెచ్ ఎం) హైద్రాబాద్ వారు అందించిన సర్టిఫికెట్లను శు క్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి చేతుల మీదుగా శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. మీరు చిన్న చిన్న ఈవెంట్లు చేసుకొని పెద్ద ఈవెంట్ చేసే స్థాయికి ఎదగాలని మహిళలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి జయదేవ్ ఆర్య, అడిషనల్ డిఆర్డిఏ సుధీర్, డిపిఎం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కుంభర్కర్ రాజ్యలక్ష్మి అరుణ్.

●గ్రామపంచాయితీని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే నా ధ్యేయం

●కుంభర్కర్ రాజ్యలక్ష్మి అరుణ్. సర్పంచ్ అభ్యర్థి గొల్లపల్లి

జగిత్యాల డిసెంబర్ 05 జన సముద్రం జిల్లా ప్రతినిధి



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నిక నేపథ్యంలో గొల్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కుంభర్కర్ రాజ్యలక్ష్మి అరుణ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సర్పంచ్ గా తనకి అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలని కోరారు.తాను సర్పంచ్ గా గెలిస్తే ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తా అని స్థానికంగా తాను ప్రజల్లోనే ఉంటూ గ్రామ యువత సమక్షంలో అభివృద్ధి పనులు చేపడతాను గ్రామంలో ఇండ్లు లేని పేద వారికీ ఇండ్ల నిర్మాణాలకు కావాల్సిన నిధులు వచ్చేలా చూస్తానని ,గ్రామంలో సమస్యలు త్రాగునీరు,రోడ్లు,మురికి కాలువలు,గొల్లపల్లి కీ వైకుంఠ ధామం పరిష్కారం ఏర్పాటు మరిన్ని సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేలా తగు చర్యలు తీసుకొంటాను అని నిత్యం ప్రజలంద్యలో ఉంటూ గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తూ గ్రామ ప్రజలకి సంక్షేమ పథకాలు అందేలా చేస్తూ గ్రామంలోని సమస్యలని పరిష్కారం చేస్తూ మన గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీ గా తీర్చిదిద్దుతాను అని అన్నారు.గ్రామంలోని ప్రజలు మరియు యువత నాకు మద్దతుగా నిలిచి ఈ ఎన్నికలో తనకి ఓటు వేసి సర్పంచ్ గా ఎన్నుకోవాలని కుంభర్కర్ రాజ్యలక్ష్మి అరుణ్ ప్రజలందరిని కోరడం జరిగింది.

## ఈశ్వరా చారి మరణానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం : బొడ్డు ఏసుబాబు.

పినపాక, డిసెంబర్ 5, జన సముద్రం న్యూస్.



సాయి ఈశ్వర్ చారి మరణం యావత్ తెలంగాణ రాష్ట్ర బీసీ సమాజాన్ని, దేశప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందని బీసీ రాజ్యాధికార పార్టీ భద్రాద్రి జిల్లా సెక్రటరీ బొడ్డు ఏసుబాబు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రోజు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో హైదరాబాదు - వరంగల్ జాతీయ రహదారిపై కూకట్పల్లి కి చెందిన సాయి ఈశ్వర చారి తన ఒంటిమీద పీర్జాదిగూడలో నడిరోడ్డుపై తన ఒంటిమీద పెట్రోల్ పోసుకొని నిప్పు అంటిచు కున్నాడని, బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42% రిజర్వేషన్ ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చి రిజర్వేషన్ ఇవ్వకపోవడానికి జీర్ణించుకోలేక ఒక బీసీ బిడ్డ ప్రాణత్యాగానికి సిద్ధపడటం జరిగిందని, రిజర్వేషన్ పేరుతో డ్రామాలాడుతూ యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల్ని అయోమయానికి గురి చేసిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేసి బీసీలకు క్షమాపణ చెప్పి మరణించిన సాయి ఈశ్వర చారి కుటుంబానికి రెండు కోట్ల రూపాయలు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని తెలంగాణా రాజ్యాధికార పార్టీ, బిసి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. రిజర్వేషన్ కోసం బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నాయకులు అందరూ రోడ్లమీదకు వచ్చి అందరూ నిరసన కార్యక్రమాలలో పాల్గొనాలని లేదంటే ఈ ప్రభుత్వానికి.బీసీలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## ఎక్సలెంట్ స్కూల్ ఫౌండర్ అఫ్జల్ భాష జన్మదిన వేడుకలు.




పినపాక, డిసెంబర్ 5,జన సముద్రం న్యూస్.

ఎక్సలెంట్ భాష హై స్కూల్ ఫౌండర్ అఫ్జల్ భాష జన్మదిన వేడుకలు ఏడూళ్ళ బయ్యారం ఎక్సలెంట్ భాష హై స్కూల్లో ఘనంగా జరుపుకున్నారు. ఆయన జన్మదిన వేడుక సందర్భంగా ,ఏడూళ్ళ బయ్యారం ఎక్సెలెంట్ భాషా హై స్కూల్ విద్యా సంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ కేకు కట్ చేసి ఆ పాఠశాల పిల్లలకు చాక్లెట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు అంకిత భావంతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యా సంస్థల డైరెక్టర్స్ ఖాదర్ షరీఫ్, యాకుబ్ షరీఫ్,నరసారెడ్డి ,నరేంద్ర, ప్రిన్సిపల్ సురేష్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి.... అభివృద్ధి పథంలో నడిపిస్తా : సర్పంచ్ అభ్యర్థి తాటి సుచరిత.

పినపాక, డిసెంబర్ 5,జన సముద్రం న్యూస్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, సీతారాంపురం పంచాయతీ బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తాటి సుచరిత పెంటన్నగూడెం గ్రామంలో కార్యకర్తలతో ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేయడం జరిగింది ఈ కార్యక్రమం సీతారాంపురం పంచాయతీలో వార్డ్ అభ్యర్థులుగా బరిలో ఉన్న కణితి విజయలక్ష్మి. కణితి శ్రీవిద్య. సనప అరుణ.కొమరం మమత సోడే సీతారాములు, సనప లక్షయ్య, బొమ్మరాసి పల్లి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలతో ఈ ప్రచార కార్యక్రమం విజయవంతం చేయడమైనది. ఈ సందర్భంగా తాటి సుచరిత్ర మాట్లాడుతూ ,పెంటన్నగూడెం, గ్రామంలో ఉన్న సి సి రోడ్ కి ఇరువైపులా గ్రావెల్ పోయించి కరెంట్ సమస్యని, పారిశుద్ధ సమస్యలను, ప్రభుత్వ అధికారుల సహాయంతో ఎన్నో సంవత్సరాలుగా వైకుంఠ దామానికి రహదారి సౌకర్యం సమస్యను పరిష్కరించే దిశగా పూర్తి బాధ్యతను తీసుకొని ప్రతి ఇంటికి న్యాయం చేస్తాను అని హామీ ఇచ్చారు. ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీ తో సర్పంచ్ గా గెలిపించాలని ప్రతి ఒక్క ఓటరు ను అభ్యర్థించారు.

# నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాట్రావత్ భామిని దేవులా నాయక్.



మహేశ్వరం, డిసెంబర్ 5, జనసముద్రం న్యూస్ :

నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కాట్రావత్ భామిని దేవులా నాయక్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ ను దాఖలు చేశారు. నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుపుతానని ఆమె అన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు శాయ శక్తుల కృషి చేస్తానని ఆమె తెలిపారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు విద్యాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# మాణిక్యమ్మ గూడ సర్పంచ్ అభ్యర్థిగా వడ్డేమోని తులసమ్మ దర్శన్.

మహేశ్వరం, డిసెంబర్ 5, జన సముద్రం న్యూస్ :




మాణిక్యమ్మ కూడా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి బలపరిచిన వడ్డేమోని తులసమ్మ దర్శన్ శు క్రవారం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తులసమ్మ దర్శన్ మాట్లాడుతూ.. గ్రామ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే మాణిక్యమ్మ గూడను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆమె అన్నారు. గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాసారం చంద్రయ్య గౌడ్, భూపాల్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు,



జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 5:

గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా భీమారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రా న్ని శుక్రవారం రోజున జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు సందర్శించారు, జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులు దృష్టికి తీసుకురావాలని, శాంతి యుత ,వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరగాలని ప్రజలందరూ సహకరించాలని అన్నారు, వారి వెంట భీమారం ఎస్సై కె. శ్వేత ఉన్నారు

# తిమ్మాపురం సర్పంచ్ గా ఎడ్ల వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

- ఎడ్ల వెంక రెడ్డి ని ఘనంగా సన్మానించిన
- మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి.

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:





భువనగిరి మండలంలోని బిన్ తిమ్మాపురం గ్రామం పంచాయితీ ఎన్నికల్లో వివిధ పార్టీల మద్దతు తెలిపిన నాయకులు భారీ జన సమీకరణతో నామినేషన్ వేసిన నాటి నుండి తిమ్మాపురం గ్రామపంచాయతీ ఎన్నికలు ఉత్కంఠ గా మారాయి. బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిన యువకుడు ప్రజా సేవకుడు ఆపదలో బడుగు బలహీన వర్గాల పేదల ఆశాజ్యోతి అయిన ఎడ్ల వెంకటరెడ్డి నామినేషన్ వేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మద్దతు తీసుకొనిజిన్న మల్లేశం సర్పంచ్ ఎన్నికల్లో బరిలో దిగాడు. గతంలో ఎంపీటీసీగా సేవలందించి బలమైన కమ్యూనిటీ నాయకుడిగా గుర్తింపు ఉన్న అభ్యర్థి కావడం సర్పంచ్ ఎన్నికల పై పోటాపోటీగా ఎన్నికలు ఉంటాయని అందరూ భావించారు. బిజెపి మద్దతు తో కాలభైరవ తమన్నమినేషన్ సమర్పించారు. నామినేషన్ ఉపసంహరణకు నేడు సాయంత్రం వరకు చివరి గడువు ఉన్నప్పటికీ జిన్నా మల్లేశం, కాలభైరవ రాజు తమ నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో తిమ్మాపురం గ్రామపంచాయతీ చరిత్రలో ఏకగ్రీవంగా యువకుడు ఉచ్చాహా వంతుడు ఎడ్ల వెంకటరెడ్డి గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కావడం అందర్నీ అన్ని రాజకీయ పార్టీలను ఆలోచింపచేసింది. ఎడ్ల వెంకటరెడ్డి సర్పంచిగా ఏకగ్రీవం కావడంతో ఎన్నికల అధికారులచే అధికారికంగా ధ్రువీకరణ పత్రం త్వరలో వెలబడుతుందని తెలిపారు. తిమ్మాపురం గ్రామంలో ఆయా అభిమానులు కార్యకర్తలు నాయకులు బాణా సాంచలు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఏకగ్రీవంగా కావడానికి కృషి చేసిన అందరికీ ఎడ్ల వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సంక్షేమం అభివృద్ధికి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని అన్నారు. అదేవిధంగాభువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎడ్ల వెంకట్ రెడ్డి నీ భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పూలమాల వేసి స్వీట్ తినిపించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, చందుపట్ల మాజీ పిఎసిఎస్ చైర్మన్ బల్బురి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉడుత శారద అంజనేయులు యాదవ్, సమీర్ భాయ్ మాజీ ఉపసర్పంచ్ దర్శన్ రెడ్డి, మూర నర్సిరెడ్డి వల్లందాస్ పరమేష్ డోకన్న అశోక్ మాజీ స్కూల్ చైర్మన్ ఉడుత మహేందర్ యాదవ్. మీతదితరులు పాల్గొన్నారు.

# ఉప్పు గడ్డ తండా సర్పంచ్ గా నెనావత్ రాజు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక..

మహేశ్వరం, డిసెంబర్ 5, జనసముద్రం న్యూస్:

మహేశ్వరం మండలం ఉప్పుగడ్డ తండా సర్పంచ్ గా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు నేనావత్ రాజు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యువ నాయకుడిగా మంచి సేవా భావం గల వ్యక్తిగా తండా ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలను ఆయన నిర్వహించారు. తండా ప్రజలు అంతా ఏకమై నేనావత్ రాజు నాయక్ ను నాయకులు, తండా ప్రజలు రాజకీయాలకతీతంగా ఒకటై నేనావత్ రాజు నాయక్ ను ఉప్పుగడ్డ తండా సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నేనావాత్ రాజు నాయక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో



తండా అభివృద్ధి కోసం సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆయన తండా ప్రజలకు, యువకులకు, మాజీ ప్రజాప్రతినిధులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ధైర్యంతో నా ఏకగ్రీవానికి దారి పడటం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఉప్పు గడ్డ తండాను మహేశ్వరం మండలంలోనే ఉప్పుగడ్డ తండాను ఆదర్శ తండాగా తీర్చిదిద్దుతానని ఆయన తెలిపారు. తండా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై తండా అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన కోరారు. ఉప్పు గడ్డ తండా అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# గంగారం సర్పంచ్ బరిలో మునావత్ దేవేందర్ నాయక్.



మహేశ్వరం, డిసెంబర్ 5, జనసముద్రం న్యూస్:

గంగారం గ్రామ సర్పంచ్ బరిలో మునావత్ దేవేందర్ నాయక్ శుక్రవారం నామినేషన్ ను దాఖలు చేశారు. గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇచ్చి గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దానని ఆయన వెల్లడించారు. ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యం సేవలందిస్తానని ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన తెలిపారు.

# మల్లారం సర్పంచ్ అభ్యర్థి ప్రచారానికై మంత్రి సీతక్క.

పినపాక, డిసెంబర్ 5, జనసముద్రం న్యూస్.



పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క శనివారం పినపాక మండలంలో పర్యటించనున్నారు. మల్లారం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చందా వరప్రసాద్ గెలుపుకోసం ఆమె ప్రత్యేకంగా ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలియజేశాయి.గ్రామంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని లక్ష్యంగా మంత్రి సీతక్క, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇంటింటి ప్రచారంతో పాటు ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. చందా వరప్రసాద్ అభ్యర్థిత్వానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్న నేపథ్యంలో, సీతక్క పర్యటన మరింత ఉత్సాహాన్ని నింపనుందని నాయకులు తెలిపారు. పార్టీ గెలుపుకోసం కీలకమైన ఈ ప్రచారంలో గ్రామస్థులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాభివృద్ధి.....

జన సముద్రం తాడ్వాయి మండలప్రతినిధి దుబాసి సుధాకర్ Dec 5

- స్థానిక సంస్థల ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి......
- కాల్వపల్లి నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాసల యమున - సురేష్ కాంగ్రెస్ పార్టీ లో చేరిక .......





తేదీ:- 05.12.2025 శుక్రవారం అనగా ఈరోజున తాడ్వాయి మండలం , కాల్వపల్లి గ్రామపంచాయితీ లో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాసల యమున - సురేష్ గారు కాంగ్రెస్ పార్టీ అములు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరారు వారిని గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దబోయిన శ్రీనివాస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు యాషాడపు మల్లయ్య గారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.....ఈ కార్యక్రమంలో కాల్వపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కోరగాట్ల సృజన వెంకన్న యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ధుబాసి సుధాకర్ , అంబటి రవి , భూషబోయిన పుల్లయ్య.మల్లేష్,అంబటి ఓదెలు పీరీల శ్రవణ్ ,

# అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి,,



**కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి అలకాటి భాగ్యలక్ష్మి-తిరుపతి,,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 5:

గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా భీమారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అలకాటి భాగ్యలక్ష్మి-తిరుపతి శుక్రవారం రోజున భారీ ర్యాలీగా తరలివెల్లి, భీమారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు, కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి భాగ్యలక్ష్మి-తిరుపతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశీస్సులతో పోటీ చేస్తున్నట్టు, భీమారం గ్రామ ప్రజలందరూ ఓటు వేసి గెలిపించగలరని, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో భీమారం గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో భీమారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

# పట్టుబడ్డ పేకాటరాయిడ్లు



చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి.
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 05

షాబాద్ మండలం చిన్న సోలిపేట గ్రామంలో పట్టుబడ్డ పేకాటరాయిడ్లు గుట్టుసపుడు లేకుండా రోజు పేకాట.ఆడుతుంటారు అని ఇన్ఫర్మేషన్ తో వెలి పట్టున సిఐ కాంతారెడ్డి.
సిఐ తెలిపిన వివరాల ప్రకారం సంఘటన స్థలంలో స్వాధీనం చేసుకున్న 24 వేల రూపాయలు నాలుగు సెల్ ఫోన్లు ఐదు మంది వ్యక్తులను పట్టుకొని షాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు అందులో ఎక్స్ సర్పంచ్ రామచంద్ర రెడ్డి ఉన్నారు అని తెలిపారు

# తెలంగాణలో 2630 అర్చకులకు గత మూడు నెలలుగా గౌరవ వేతనాలు నిలిచివేత

- సమస్య పరిష్కరించకపోతే డిసెంబర్ 8 నుండి అర్చకుల నిరసన
- ఎల్కతుర్తి మండల డి డి ఎన్ సంఘం అధ్యక్షులు సదానిరంజన్



సిద్ధాంతి
ఎల్కతుర్తి నవంబర్ 05 (జనసముద్రం)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 6700 మంది డిడియన్ అర్చకులలో, గత నెలలో జరిగిన రెండు విడతలుగా కొంతమంది అర్చకులకు మాత్రమే రూ.10,000 చొప్పున గౌరవ వేతనం ప్రభుత్వం విడుదల చేసింది. ఇంకా సుమారు 2630 మంది అర్చకులకు ఈ వేతనాలు అందకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అర్చకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యపై దేవాదాయ శాఖ హెడ్ ఆఫీస్‌తో పలుమార్లు సంప్రదించినప్పటికీ, సాంకేతిక సమస్యలు,రెండు రోజుల్లో విడుదల అవుతుంది.వారం రోజుల్లో పూర్తవుతుంది" వంటి సమాధానాలు మాత్రమే అందుతున్నాయి. అయితే, ఇప్పటివరకు సమస్యకు ఎటువంటి పరిష్కారం లభించలేదు.గత మూడు నెలలుగా వేతనం లేక అర్చకులు కుటుంబ పోషణలో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం వెంటనే గౌరవ వేతనాలు విడుదల చేయాలని అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాదు వాసుదేవ శర్మ డిమాండ్ చేశారు.అలాగే 08-12-2025 సోమవారం నాటికి కూడా సమస్య పరిష్కరించ బడనట్లయితే, ప్రజాస్వామ్య పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా అర్చకులు నిరసన కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

# శివప్రియనగర్ 5వ వార్డులోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ & టీచర్స్ మీటింగ్

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 5**



పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని శివప్రియనగర్ 5వ వార్డు లోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాల నందు శుక్రవారంమెగాపేరెంట్స్‌టీచర్స్‌మీటింగ్‌నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎ.నాసర్ రెడ్డి ఆధ్వర్యంలో జరగింది.

ఈ సమావేశంలో ఉపాధ్యాయులు బి.నాగరాజు, ఛైర్మన్ శాంత కుమారి, 5వ వార్డు పెద్దలు అలేటి వాసు, జగన్నాధం, పెద వెంకటేశ్వర్లు, షేక్ సైదులు,వీరమళ్ళ కోటేశ్వరరావు,రమణయ్య,కడియం శారమ్మ, అంగన్వాడీ టీచర్ సుందర్ లీల, ఏఎన్ఎం అనంతలక్ష్మి, పియంసి సభ్యులు,విద్యార్థులు,విద్యార్థులతల్లిదండ్రులుపాల్గొన్నారు.

# ఈనెల 7న జరుగనున్న నర్సరావుపేట నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం
# డిసెంబర్ 26న జరిగే సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి



**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట పల్నాడు జిల్లా, డిసెంబర్ 5:**

ఈనెల 7వ తేదీన ఉదయం 10 గంటలకి నర్సరావుపేట నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం జరుగునుందని సిపిఐ ఏరియా కార్యదర్శి సత్యనారాయణ రాజు తెలియజేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

సిపిఐ శత వార్షికోత్సవాలు డిసెంబర్ 26వ తేదీన ఘనంగా నిర్వహించాలని, అదేవిధంగా ఈనెల 10వ తేదీన మార్కెట్ యార్డ్ వద్ద పత్తి రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ జరిగే ధర్నాలో రైతులందరూ పాల్గొనాలని మరియు 18వ తేదీన మెడికల్ కాలేజ్ దగ్గర సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు ప్రభుత్వమే నడపాలని కోరుతూ జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు కాసా రాంబాబు, ఎస్కే హుస్సేన్ తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం

**వార్తాలోకం డిసెంబర్ 5 ఉమ్మడి గుంటూరు స్టాఫ్ రిపోర్టర్ అంకమ్మరావు**



చిన్న ఆపరేషన్ కోసం ఆసుపత్రిలో చేరిన నరసరావుపేట బాలయ్య నగర్ కు చెందిన రమాదేవి (22). రమాదేవికి ఆపరేషన్ చేసిన డాక్టర్ నారాయణ స్వామి,ఆయన సిబ్బంది.

ఆపరేషన్ తర్వాత తీవ్ర నొప్పి రావడంతో సిబ్బందికి చెప్పిన బాధితురాలు. నొప్పి సహజం అని బాధితురాలికి చెప్పిన ఆసుపత్రి డాక్టర్,సిబ్బంది. నొప్పి తట్టుకోలేక ఈరోజు స్కానింగ్ చేయగా స్కానింగ్ లో తోడ దగ్గరలో సర్జికల్ బ్లేడు ఉన్నట్లు గుర్తింపు. సర్జికల్ బ్లేడుని చూసి ఒక్కసారిగా కంగుతిన్న బాధిత మహిళ బంధువులు. ఆపరేషన్ సమయంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని డాక్టర్ పై బంధువుల ఆగ్రహం న్యాయం చేయాలని ఆసుపత్రిలో ఆందోళనకి దిగిన బాధితురాలు బంధువులు. చిన్న ఆపరేషన్ చేయడానికి 2500 తీసుకున్నారని బాధితురాలు రమాదేవి ఆరోపణ.




# చిన్న పురుగే కానీ.. ప్రాణాలు తీస్తుంది!
# ఈ లక్షణాలు యమడేంజర్..డాక్టర్లు ఏమి చెబుతున్నారంటే!

**వార్తలోకం డిసెంబర్ 5 ఉమ్మడి గుంటూరు స్టాఫ్ రిపోర్టర్ అంకమ్మరావు**

ఏపీలో కొత్త రకం స్క్రబ్ టైఫస్ వ్యాధి సంచలనం సృష్టిస్తోంది. స్క్రబ్ టైఫస్ లక్షణాలతో ఇద్దరు మృతి చెందగా, మరొకరి చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే.. చిత్తూరు, కాకినాడ, విశాఖ, విజయనగరం జిల్లాల్లో కేసులు బయటపడ్డాయి. విశాఖలో రెండు నెలల్లో 43 పాజిటివ్ కేసులు రికార్డ్ అయ్యాయి. దీనికి సంబంధించి విశాఖ కేజీహెచ్ వైరాలజీ ల్యాబ్‌లో ప్రైమరీ టెస్టులు నిర్వహిస్తున్నారు పల్నాడు జిల్లాలో స్క్రబ్ టైఫస్ కలకలం రేపింది. పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం రుద్రవరం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని జ్యోతి జ్వరం, ఒళ్లునొప్పులతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 20 రోజుల క్రితం మరణించింది. రాజుపాలెంకు చెందిన వృద్ధురాలు నాగమ్మ కూడా జ్వరంతో చికిత్స పొందుతూ 20 రోజుల క్రితం మృతి చెందింది.

# ఈనెల 7న జరుగనున్న నర్సరావుపేట నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం
# డిసెంబర్ 26న జరిగే సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట పల్నాడు జిల్లా, డిసెంబర్ 5**




ఈనెల 7వ తేదీన ఉదయం 10 గంటలకి నర్సరావుపేట నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం జరుగునుందని సిపిఐ ఏరియాకార్యదర్శి సత్యనారాయణ రాజు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

సిపిఐ శత వార్షికోత్సవాలు డిసెంబర్ 26వ తేదీన ఘనంగా నిర్వహించాలని, అదేవిధంగా ఈనెల 10వ తేదీన మార్కెట్ యార్డ్ వద్ద పత్తి రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ జరిగే ధర్నాలో రైతులందరూ పాల్గొనాలని మరియు 18వ తేదీన మెడికల్ కాలేజ్ దగ్గర సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు ప్రభుత్వమే నడపాలని కోరుతూ జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు కాసా రాంబాబు, ఎస్కే హుస్సేన్ తదితరులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యార్లగడ్డ ఆదేశాల మేరకు వాహనాల తొలగింపు

**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్**



రామవరప్పాడు గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద డివైడర్ మధ్యలో ఉంచిన వాహనాలను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు పోలీసులు తొలగించారు. వివిధ సందర్భాల్లో పోలీసులు సీజ్ చేసిన ద్విచక్ర, త్రిచక్ర వాహనాలను ఆంజనేయస్వామి గుడి వద్ద డివైడర్ మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో ఉంచారు. నెలల తరబడి అక్కడే ఉండడంతో అవి దుమ్ము కొట్టుకుపోయి అధ్వాన స్థితికి చేరాయి. వారం రోజుల క్రితం ఈ రహదారిలో వెళుతున్న ఎమ్మెల్యే వెంకట్రావు డివైడర్ మధ్యలో ఉన్న వాహనాలను గమనించి తరచూ విఐపి లు వీఐపీలు ప్రయాణించే మార్గంలో అధ్వాన్నంగా ఉన్న వాహనాలను వెంటనే తొలగించాలని పోలీసులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు డివైడర్ మధ్యలో ఉన్న వాహనాలను పడమట పోలీస్ లు వేరే ప్రాంతానికి తరలించారు.

# లోకేష్ చొరవ తో విద్యా వ్యవస్థలో పెనుమార్పులు : యార్లగడ్డ








**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపడుతున్న సంస్కరణల వల్ల విద్యారంగం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. మెగా పేటీఎం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం మండల పరిధిలోని గొల్లనపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన పీఎం శ్రీ లేబరేటరీని, క్రీడా మైదానంలో నూతనంగా నిర్మించినఆరుకోర్టులను యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మంత్రి లోకేష్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ ఏడాది జులై నెలలో తొలిసారిగా నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్కు రాష్ట్రవ్యాప్తంగా 2.28 కోట్ల మంది హాజరై రికార్డ్ సృష్టించిన సంగతి గుర్తు చేసారు. కేవలం ప్రైవేటు పాఠశాలల్లో ఉండే పేరెంట్ టీచర్ మీటింగ్ ను ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు వివరించేందుకు వీలు కలుగుతుందన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు ఎరిగి విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు.

చదువుకునే వయసులో ఇతర వ్యాపకాలపై దృష్టి పెట్టి చదువుని నిర్లక్ష్యం చేస్తే జీవితాంతం కష్టపడాల్సి ఉంటుందనివిద్యార్థులను హెచ్చరించారు.

విద్యార్థులు జనరల్ నాలెడ్జ్ పెంచుకోవాలని తద్వారా పోటీ పరీక్షల్లో పాల్గొనటం సులభతరంగా ఉంటుందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో అదనపు తరగతి గదుల నిర్మాణం, టాయిలెట్స్ నిర్మాణం, ఆర్వో ప్లాంట్ ల ఏర్పాటు, పాఠశాలల రిపేర్లు కోసం రూ. 11.02 కోట్లు నిధులు మంజూరు చేసిన మంత్రి లోకేష్ కు ఈ సందర్భంగా యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర పథకం ద్వారా గన్నవరం నియోజకవర్గంలోని 15,092 మంది విద్యార్థులకు రూ 3.77 కోట్లు, తల్లికి వందనం ద్వారా 46,907 మంది విద్యార్థులకు రూ. 70.36 కోట్లు ఇచ్చినట్లు యార్లగడ్డ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏంసీమాజీ ఛైర్మన్ కోటగిరి వరప్రసాద్, గ్రామ సర్పంచ్ గణపవరపు శాంతి, ఎంపీటీసీ మొరం నాగరాణి, మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, నాయకులు చిరుమామిళ్ల సూర్యం, బోయపాటి బుల్లయ్య, చిట్టినేని జోజి, యనమదల సతీష్, బోడపాటి రవి , మేడేపల్లి రమ, దాసరి విజయ రావు, అంకెం రామారావు, కొలుసు రాంబాబు,గోగంబాలాజీ,పాఠశాలప్రధానోపాధ్యాయులుకొల్లి సత్య జగదీశ్వరరావు తదితరులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రామవరప్పాడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం.

**రామవరప్పాడు, విజయవాడ రూరల్: డిసెంబర్ 5 జనసముద్రం ప్రతినిధి సురేష్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బాల్య వివాహరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రామవరప్పాడు లోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఒక కీలకమైన అవగాహన కార్యక్రమం జరిగింది. పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (పి టి ఎం )లో ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ (ఐసిడిఎస్) సిబ్బంది బాల్య వివాహాల నిర్మూలన ఆవశ్యకతపై విస్తృత అవగాహన కల్పించారు.

ప్రతిజ్ఞతో అవగాహన ఈ సమావేశంలో ఐసిడిఎస్ సిబ్బంది ప్రత్యేకంగా బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ ఒక ప్రతిజ్ఞను నిర్వహించారు.

ఈ ప్రతిజ్ఞలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




ఐసిడిఎస్ సిబ్బంది మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల ఎదురయ్యే శారీరక, మానసిక, సామాజిక సమస్యల గురించి వివరించారు.

పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులు చదువును కొనసాగించాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును ఏ విధంగా దెబ్బతీస్తాయో స్పష్టం చేశారు.

తల్లిదండ్రులు, విద్యార్థులు తమ బిడ్డలకు తోటివారికి 18 ఏళ్ల వయస్సు నిండకుండా వివాహాలు చేయమని లేదా అటువంటి వివాహాలకు సహకరించమని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

ఈ సమావేశం ద్వారా స్థానిక సమాజంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన పెరిగిందని, బాలికల విద్యకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని స్థానిక పెద్దలు అభిప్రాయపడ్డారు. బాల్య వివాహాల నిర్మూలనలో ఐసిడిఎస్, విద్య శాఖ, తల్లిదండ్రుల సమన్వయం ఎంతగానో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

# ప్రభుత్వ విద్య బలోపేతానికి రాజీలేని సంక్షేమం..!

- కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు..!
- పేరెంట్స్,టీచర్స్ మీట్ లో ఎమ్మెల్యే జూలకంటి...!

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 05**

కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ విద్యా బలోపేతానికి రాజీలేని సంక్షేమం అమలౌతుందని మాచర్ల శాసన సభ్యులుజూలకంటిబ్రహ్మానందరెడ్డిపునరుద్ఘాటించారు . శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, టీచర్ల ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ముందుగా ఎమ్మెల్యే జూలకంటిని ఉపాధ్యాయులు విద్యార్థులు సాధరంగా ఆహ్వానించారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్, మెడికల్ క్యాంపును పరిశీలించారు.





అనంతరంకార్యక్రమంఉద్దేశించిఆయనమాట్లాడుతూ పిల్లల చదువులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. వారి భవిష్యత్తును తీర్చిదిద్దటంలో బాధ్యతారాహిత్యం తగదని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలనుతీర్చిదిద్దుతున్నారని ఆయన పేర్కొన్నారు. చరిత్ర చాటి చెప్పేలా దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు కిట్లు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి అనేక పథకాలను కూటమి ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. పాఠశాలల మౌలిక వసతులకు గతంలో ఎన్నడూలేని విధంగా నిధులు కేటాయించి,మౌలిక వసతులను పెంపొందిస్తున్నారని పేర్కొన్నారు. నైతిక విలువలతో విద్యార్థులు విద్యలో ముందుకు సాగేలా కూటమి ప్రభుత్వం అన్ని రకాల బాటలు వేస్తుందని ఎమ్మెల్యే వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివే విధంగా తల్లితండ్రులు కృషి చేయాలనీ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు.

**జనసముద్రంన్యూస్ చింతలపూడి ప్రతినిధి డిసెంబర్ 05:**

చింతలపూడి మండలం రేచర్ల గ్రామంలో మెగా పిటీఎం 3.0 కార్యక్రమని నిర్వహించారు.

పాఠశాలకు వెళ్లిన ఎమ్మెల్యే రోషన్ గారు, నేరుగా విద్యార్థుల తరగతులను పరిశీలించారు.

విద్యార్థులతో పాటు తరగతి గదులో కూర్చోన్ని, విద్యార్థి తల్లితండ్రులను రమ్మని, ప్రోగ్రాస్ రిపోర్ట చూసేరు. పాఠశాల ప్రారంభం నుండి, ఇప్పటివరకు విద్యార్థులమార్కులుగ్రేడ్‌గురించి,అడిగితెలుసుకున్నారు. విద్యార్థులతోఇంగ్లీష్‌పుస్తకాల ఇచ్చి చదివించారు. ప్రోగ్రాస్ రిపోర్ట్ లో విద్యార్థులకు ఉపాధ్యాయులు ఇచ్చిన రిపోర్ట్ గురించి అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థుల రిపోర్ట్ ఎలా ఇంకా మెరుగుగా తీర్చిదిద్దాలి అనే కొన్ని అంశాలు ఉపాధ్యాయులకు తెలియజేసేరు.

ఇంగ్లీష్ సబ్జెక్టుపై ఇంకా మెరుగ్గా చదివించే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ పెట్టాలని అన్నారు.

ఏ1 గ్రేడ్ వచ్చిన విద్యార్థుల ఏ2 గ్రేడ్ కి ఎందుకు వచ్చింది అని ప్రశ్నించారు.





మళ్లీ రెండు నెలలో వస్తాను, విద్యార్థులలో చదువులో మార్పులు కనిపించాలని అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రులు ప్రతి రోజు భోజనం సమయంలో వారి పిలల్లతో మాట్లాడి, స్కూల్ విషయాలు జరిగినవి తెలుసుకోవాలి అన్నారు.

అదే విధంగా ఏ సబ్జెక్టు మార్కులు ఎక్కువగా వస్తున్నాయి, ఏ సబ్జెక్టులో మార్కులు తక్కువగా వస్తున్నాయి గమనించి, ఉపాధ్యాయులతో మాట్లాడి, మార్కులు వచ్చే విధంగా చూసుకోవాలని అన్నారు.

తల్లితండ్రులకు తమ పిల్లల పట్ల వారిని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లే విధంగా చేయటానికి ఫ్యాషన్ ఉండాలని కోరారు.

తల్లితండ్రులు పిల్లలు పట్ల జాగ్రత్త బాధ్యత ఉండాలని అన్నారు. పాఠశాలలో ఇంకా విద్య నాణ్యతప్రణాళికలు పెంచాలని,ప్రణాళికలు అన్నారు.

అనంతరం విద్యార్థు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రామారావు, మండల విద్యాశాఖ అధికారి2కిరణబాబు,పాఠశాలప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి,హిందీ ఉపాధ్యాయులు, స్కూల్ ఛైర్మన్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రాంతాలాభివృద్ధితోనే ప్రగతి..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 05**

ప్రాంతాలఅభివృద్ధితోనేఆర్థిక ప్రగతిని సాధించవచ్చునని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని రూ. 70 లక్షలు విలువ చేసే సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లకు శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటి భూమిపూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండింటిని సమతాటిపై ముందుకు తీసుకుపోతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాటుపడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సానిపాయ అడవుల్లో 8మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

## 12ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ డిసెంబర్ 6 జనసముద్రం న్యూస్**



అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం సానిపాయ అటవీ పరిధిలో ఎనిమిది మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి, వారి నుంచి 12ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో. ఎఎస్పీ శ్రీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో కడప సబ్ కంట్రోల్ కు చెందిన ఆర్ఎస్ఐ పి. నరేష్ బృందం స్థానిక ఎఫ్బీఓ ఎ. అంజ.నా స్వాతితో కలసి గురువారం అన్నమయ్య జల్లా సానిపాయ అటవీ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. శుక్రవారం తెల్లవారుజామున రాయవరం సెక్షన్ చిన్నముచ్చురాళ్ల గుట్ట వద్దకు చేరుకోగా, అక్కడ కొంతమంది వ్యక్తులు గుమికూడి కనిపించారు. టాస్క్ ఫోర్స్ టీమ్ వారిని సమీపించడంతో వారు పారిపోయే ప్రయత్నం చేశారు. వెంటనే టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని వెంబడించి చుట్టుముట్టారు. వారిని అధీనంలోకి తీసుకుని చుట్టుపక్కల పరిశీలించగా, 12ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని తమిళనాడు కల్లకురిచ్చి జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. వారిని ఎర్రచందనం దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ వీ.శ్రీనివాస రెడ్డి, ఎసిఎఫ్ జె శ్రీనివాస్ వారిని విచారించారు. సీఐ ఖాదర్ బాషా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బలభద్రపురం జెడ్పీహెచ్ఎస్‌లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ 3.0

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:05**



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంలోని శ్రీ సబ్బెళ్ళ బుల్లయ్య రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం 3.0) విశేషంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి, పాఠశాల వ్యవస్థాపకఅభివృద్ధికమిటీచైర్మన్ సబ్బెళ్ళ పురుషోత్తమరెడ్డి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ బర్ల శ్రీనివాస్, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు భారీగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతి, సమగ్ర అభివృద్ధి, పాఠశాల కార్యకలాపాలపై అధ్యాపకులు తల్లిదండ్రులతో విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ పెద్దలు సూచనలు ఇవ్వడమే కాకుండా, ఉపాధ్యాయులతో కలిసి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 1989-94 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరగనున్న నేపథ్యంలో, పాఠశాలకు సైకిల్ స్టాండ్ నిర్మాణ అవసరాన్ని పూర్వ విద్యార్థి మండ పార్థ సారథిరెడ్డి ప్రస్తావించారు. దీనికి స్పందించిన అదే బ్యాచ్‌కు చెందిన మహేంద్రవాడ గ్రామానికి చెందిన కాయల వెంకటరెడ్డి భార్య పద్మ సైకిల్ స్టాండ్ నిర్మాణానికి అంగీకారం తెలిపారు. దీనిపై పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థుల దుర్మరణం అత్యంత బాధాకరం



వాసు | మహేష్ | శ్రీకాంత్ | రామిరెడ్డి | యశ్వంత్‌సాయి

**-ఘటనకు గల కారణాలపై సమగ్ర విచారణ చేయిస్తాం**
**- బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం : నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు**

**జనసముద్రంన్యూస్,**
**పల్నాడు జిల్లా, చిలకలూరిపేట, డిసెంబర్ 5:**



గురువారం సాయంత్రం పల్నాడు జిల్లా లోని చిలకలూరిపేట జాతీయ రహదారి పైన నాదెండ్ల మండలం గణపవరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కంటైనర్ ను కారు ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురు విద్యార్థుల దుర్మరణం చెందటం అత్యంత బాధాకరమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. మృతుల్లో శ్రీకాంత్, వాసు, మహేష్, రామిరెడ్డి విజ్ఞాన్ విద్యాసంస్థల్లో ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తుండగా, మరొకరు యస్వంత్ సాయి చలపతి కాలేజీలో చదువుతున్నారు. మొత్తం విద్యార్థులు ముక్కపచ్చలారని యువకులు కావడం మరింత బాధిస్తుంది. ఈ ఘోర ఘటన జరుగుటకు గల కారణాలపై సమగ్ర విచారణ చేయిస్తాం. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా అండగా నిలుస్తానని భరోసా ఇస్తున్నాను. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మరో విద్యార్థి కార్తీక్ కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అని ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు విచారం వ్యక్తం చేశారు.

# డగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకుందాం

**- డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం**
**- ఆర్ఎస్ఎఫ్ విద్యార్థుల్లో, యువతలలో సమాజం పట్ల చైతన్య కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం**

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్**
**డిసెంబర్ 6 జనసముద్రం న్యూస్**



అన్నమయ్య జిల్లా రాయచోటి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆర్ఎస్ఎఫ్ ముద్రించిన ఓ యువత డ్రగ్స్ సమాజం కోసం పాటుపడతాం పోస్టర్ ను రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా రిలీజ్ చేస్తున్న రెవల్యూషనరీస్టూడెంట్స్‌ఫోరం(ఆర్ఎస్ఎఫ్)యువత ను చైతన్యం చేయడం అభినందనీయం -మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం ముద్రించిన ఓ యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడదాం అనే పోస్టర్ ను రాయచోటిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరణ చేశారు

డగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడం లో యువత భాగస్వామ్యం కావాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం ఆర్ఎస్ఎఫ్ యువతను చైతన్యం చేయడం అభినందనీయమని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి కొనియాడారు రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ పిడి ఎస్ యు ఉపాధ్యక్షులు యం. అంకన్న, ఆర్ఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో అభివృద్ధిలో భాగస్వాములు కావలసిన యువత నేడు మాదకద్రవ్యాలకు బానిసలు అవుతున్నారు చాపకింద నీరులా వ్యాపిస్తున్న డ్రగ్స్ ను ఇప్పటికైనా అరికట్టకపోతే యువత భవిష్యత్తు అంధకారం అవుతోంది. సరదాగా మొదలయ్యే ఈ అలవాటు.. చివరికి బానిసగా మార్చుకుంటుంది. డ్రగ్స్ కోసం అసాంఘిక, అరాచక, హింసాత్మక నేరాలు చేసేందుకు కూడా బాధితులు వెనకాడరు. స్నేహితులు, బాంధవ్యాలను మరిచి ఒంటరిగా కుంగిపోయి.. చివరికి ఆత్మహత్యలకు కూడా దారితీసేఅవకాశాలు కూడా ఎక్కువ తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పట్ల ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి ఏ పాపం ఎరుగని పసిపిల్లలకు చాక్లెట్స్, బిస్కెట్స్ రూపంలో డ్రగ్స్ వారికి చేరుతున్నది ఇలా అలవాటు పడ్డ విద్యార్థులు, యువతలో అనేక మార్పులు వస్తున్నాయి తల్లిదండ్రులను గాని, పెద్దలను గాని, మహిళలను గాని గౌరవించే పరిస్థితి కరువైందన్నారు డ్రగ్స్ కు అలవాటు పడ్డం కారణంగా దొంగతనాలు అలవాటు పడడం డబ్బుల కోసం దాడులకు పాల్పడడం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారి తిరోగమన వైపు వైపు అడుగులు వేస్తున్నారు ఇది ప్రస్తుత సమాజానికి చాలా ప్రమాదకరంగా మారబోతుంది మాదకద్రవ్యాల వాడకం కారణంగా యువత భవిష్యత్తు నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందని రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫోరం( ఆర్ఎస్ఎఫ్) గుర్తించి ఓ యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడదాం అనే నినాదంతో యువతను చైతన్యం అభినందనీయం అని మంత్రి అన్నారు ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి తీవ్ర స్థాయిలో పెరిగిపోయిందన్నారు కారణంగానే నెల్లూరులో డ్రగ్స్ కు వ్యతిరేకంగా చైతన్య పరుస్తున్న పెంచలయ్య ను డ్రగ్స్ ముఠా మర్డర్ చేయడం చూస్తుంటే గంజాయి ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుంది అన్నారు తక్షణమే రాష్ట్రంలో ఉన్న గంజాయి ముఠాలను అరెస్టు చేయాలని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని యువత భవిష్యత్తును కాపాడాలని కోరారు ఈ నేపథ్యంలోనే ఆర్ఎస్ఎఫ్ రాష్ట్రవ్యాప్త చైతన్య కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని వారు తెలిపారు

# ప్రతి రహదారిని బాగు చేయడమే నా లక్ష్యం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- రూ.2.50 కోట్లతో బైపాస్ రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే...**
**- అతి త్వరలో రోడ్డుకు ఇరువైపులా రూ.1.50కోట్లతో... సీసీ డ్రైన్ పనులు ప్రారంభిస్తాం**
**- గత గోతుల ప్రభుత్వ పాలనలో అద్వాన స్థితిలో రోడ్లు...**
**- ఆర్థిక ఇబ్బందులు ఉన్న గుంతల లేని రహదారులను గుడివాడ ప్రజలకు అందుబాటులోకి తెస్తా....**

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. డిసెంబర్.05.**



ప్రాధాన్యత ప్రకారం గుడివాడ నియోజకవర్గంలో ప్రతి ఒక్క రహదారిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సరే గుంతలులేనిరహదారులనుప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తానని ఆయన స్పష్టం చేశారు

ప్రణాళిక నిధులు రూ.2.50 కోట్లతో చేపడుతున్న గుడివాడ బైపాస్ రోడ్డు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి నాయకులతో కలిసి భూమిపూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రహదారి అభివృద్ధికి చేపట్టనున్న పనుల వివరాలను ఆర్ అండ్ బి అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు.

రహదారికి ఇరువైపులా త్వరలో చేపట్టనున్న సిసి డ్రైన్ నిర్మాణ పనుల నిమిత్తం... మున్సిపల్ అధికారులతో కలిసి బైపాస్ రోడ్డు వెంబడ కాలినడకన నడుస్తూ... కాలినడకన ఎమ్మెల్యే రాము పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గుడివాడలో అత్యంత రద్దీగా ఉండే బైపాస్ రోడ్డు కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి అత్యంత దుర్భర స్థితిలో ఉందన్నారు. ప్రభుత్వం వచ్చిన తొలినాళ్లలోనే అరవై లక్షల నిధులతో రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు.

నేడు 80 అడుగుల మేర...2.8 కిలోమీటర్ల వరకు రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించామని, త్వరలో రోడ్డుకు ఇరువైపులా రూ.1.50 కోట్ల మున్సిపల్ నిధులతో సిసి డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే రాము చెప్పారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున రహదారుల నిర్మాణాలు మరియు అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి గుప్పెడు మట్టి పోసిన పాపాన పోలేదని, గోతుల ప్రభుత్వ పాలనలో రహదారులు అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు అనేక కష్టాలు పడేవారన్నారు.

గుడివాడ మార్పే లక్ష్యంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి.ఈ జై కామేశ్వరరావు ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, మున్సిపల్ ఇంజనీర్ ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పంద్రాజు సాంబయ్య, ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ జోన్స్, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, రెండో వార్డ్ టిడిపి ఇన్చార్జ్ మాదాల సురేష్, టిడిపి నాయకులు నిమ్మగడ్డ సత్యసాయి, రామిదేనీ వేణుబాబు, వసంతవాడ దుర్గారావు ,వేశపోగు ఇమ్మానుయేలు, యార్లగడ్డ రవి, సమ్మెట బ్రహ్మాజీ, మలిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , మున్సిపల్ ఎం ఈ ప్రసాద్, ఆర్ అండ్ బి ఉద్యోగులు రామస్వామి, మహేష్ స్థానికులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ నందు మెగా పేరెంట్స్ డే 3.0 కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్. డిసెంబర్ 5**

లక్కిరెడ్డిపల్లి మండలం మోడల్ స్కూల్ నందు మెగా పేరెంట్స్ డే 3.0 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు

ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలుపుతూ

విద్యార్థుల బంగారు భవిష్యత్ కు ప్రభుత్వం బాటలు వేస్తున్నది... అలాగే తల్లిదండ్రులు కూడా ఇంటి వద్ద వారి బాధ్యతగా భావించి పిల్లలు ఎమి చేస్తున్నారు సెల్ లో ఏం చూస్తున్నారు అని గమనించాలి అని తెలిపాడు నాణ్యమైన విద్య తో పాటు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా పోషక ఆహారం ను అందిస్తున్నాం.

రాబోయే కాలంలో విద్యా వ్యవస్థలో మరిన్నీ సంస్కరణలు తీసుకో రానున్న ప్రభుత్వం తమ పిల్లల విద్యా సామర్థ్యాలను తెలుసు కొనేందుకు తల్లి దండ్రులు పెద్ద ఎత్తున రావడం సంతోషించదగ్గ విషయం పిల్లలను సానబెడితే అద్భుతాలు సాధిస్తారు విద్యలో పిల్లల బలాబలాలు తెలుసుకొని... దానికి అనుగుణంగా ఉపాధ్యాయుల బోధన సాగాలి..

గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను అస్తవ్యస్థం చేసింది... నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతనవిద్యావ్యవస్థలో విద్యాభివృద్ధికి అవసరమైన సమూలసంస్కరణలనుఅమలుకుచర్యలుచేపడుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చక్రి నాయక్, ఎండిఓ రెడ్డయ్య,మండల అధ్యక్షుడు యనమల మదనమోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి సేపినాయక్, మోడల్ స్కూల్ చైర్మన్ యనమల మని, ఆదిమూలం రామచంద్ర, కావలి ఆంజనేయులు, యనమల విశ్వనాథ్, టీచర్ వెంకటేశ్వర్లు, తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, రైతు శివశంకర్, మహమ్మద్, రిజ్వాన్ మరియు మండల టిడిపి నాయకులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## నైతిక విలువలతో కూడిన విద్య నేటి విద్యార్థిని విద్యార్థులకు అవసరం మద్దిరేవుల సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ



**లక్కిరెడ్డిపల్లి :జనసముద్రం న్యూస్ డిసెంబర్ 5**

పిల్లల చదువుల విషయంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల బాధ్యత కూడా ఎక్కువగా ఉంటుంది అని నైతిక విలువలతో కూడిన విద్య కూడా విద్యార్థినీ విద్యార్థులకు బోధించాల్సిన అవసరం ఉందని సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ పేర్కొన్నారు. మండలంలోని మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లి లోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ మాట్లాడు తూపాఠశాలకు వచ్చిన పిల్లలకు ఉపాధ్యాయులు పాఠాలు చెప్పడం వారిని క్రమశిక్షణలో ఉంచడం వంటివి జరిగితే ఇంటి వద్ద తల్లిదండ్రులుకూడా తమ పిల్లలు ఎలా చదువుతున్నారు. ఎలా క్రమశిక్షణగా ఉన్నారా అన్న విషయాల కూడా గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని చెప్పారు.

ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రమశిక్షణ అలవాటు చేసుకోవడం ధైర్యం హుందాతనం వంటివి ప్రతి విద్యార్థిలో ఉండాలని చెప్పారు.పాఠశాల నుండి ఇంటికి వచ్చిన పిల్లలకు తామికిచ్చిన ఇంటి పని వంటివి సక్రమంగా చేస్తున్నారా లేదా అన్న విషయాలను తల్లిదండ్రులు గమనించాలనీ చెప్పారు.

పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ బి. ప్రదీప్ శిరీష లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఓబులమ్మ, అడ్వకేట్ తుమ్మల వంశీకృష్ణ, శ్రీధర్ సెక్రటరి లు వేణుగోపాల్, సిరిబాబు, ఆశ వర్కర్ అరుణ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## గుర్తుతెలియని వాహనం డి గేద మృతి

**రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 5**

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం నందు రైతు భరోసా కేంద్రం ఎదురుగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో చప్పిడి లక్ష్మీనారాయణకు చెందినగేద మృతి చెందినది దీని70. వేల రూపాయలు అని లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు



## నిజాలు బయటపడతాయని నిజనిర్ధాన కమిటీ అరెస్ట్: ఆదివాసీపార్టీ



**జనసముద్రంన్యూస్,డిసెంబర్,తేది 5**

అల్లూరిజిల్లా, పాడేరు నిజాలు బయటపడతాయని నిజనిర్ధాన కమిటీని అరెస్ట్ చేసారని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.దేశంలో సంచలమైన మారేడుమిల్లి ఎన్ కౌంటర్ లో సాయుదులైన మావోయిస్ట్ హిడ్మా,రాజీ దంపతులతో పాటు వారి టీం హతమైనట్లు పోలీసుల చెబుతుండగా,కాదు నిరాయుదులైనా హిడ్మా టీంని పట్టుకొని చంపినట్లు మీడియాలో ప్రచారం జరుగుతున్న సమయంలో హిడ్మా ఎన్ కౌంటర్ మీద నిజాలు నిగ్గు తేల్చాలని దేశంలో పలు యూనివర్శిటీల విద్యార్థులు హిడ్మా మరణం పై నిజనిర్ధాణ కమిటిగా మారేడుమిల్లి వస్తుడగా మార్గమధ్యలో చింతూరు పోలీసులు వారిని అరెస్ట్ చేసారు.సాధరణంగా ఎన్ కౌంటర్ జరిగినప్పుడు పోలీసులపైన కేసు నమోదు చేసి విచారణ చేస్తారు,దీన్నిబట్టి తెలుస్తుంది ఇప్పటి వరకు ఎలాంటి విచారణ జరిగిందో,యూనివర్సిటీ విద్యార్థులు నిజనిర్ధాన వస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబుకు,ఆంధ్రప్రదేశ్ డిజిపి కి లేఖ వ్రాసారు.ఆ లేఖ ప్రకారం స్థానిక మారేడుమిల్లి పోలీసులు ఎన్ కౌంటర్ జరిగిన ప్రదేశాన్ని చూపించి ఉంటే గౌరవంగా ఉండేది,అలాకాకుండా వచ్చినవారిని మధ్యలో అరెస్ట్ చేయడంవల్ల నమ్మకం పోయిందని,గతంలో చంద్రబాబుని అరెస్ట్ చేసినప్పుడు తెదేపా నాయకులు నానా యాగి చేసారు కదా, ఎన్ కౌంటర్ లో ప్రాణాలు పోయిన సంఘటన పై నిజానిర్ధాణ ఎందుకు చేయకూడదు,అగ్రవర్ణాలు అరెస్ట్ అయితే యాగి చేయవచ్చు,ఆదివాసీలు ఎన్ కౌంటర్ అయితే విచారణ చేయడం తప్పా,ప్రభుత్వం ఎలాగో విచారణ చేయదు,యూనివర్సీటీ మేదావి వర్గం వస్తే అడ్డుకోవడాన్ని ప్రతి ఒక్కరు నిశితంగా పరిశీలించారని,చరిత్రలో ఇది ఒక భాగంగా ఉంటుందని ఆయన పునర్ఘటించారు.

## డౌనూరు పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం

**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.డిసెంబర్,తేది 5:**

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, డౌనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు.ఈ సమావేశానికి స్థానిక డౌనూరు పంచాయతీ సర్పంచ్ పొట్టిక భవాని,డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈసందర్బంగావిద్యార్థులప్రతిభపాఠవాలను,వారి సృజానత్మాకతను తల్లిదండ్రులముందు ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల చదువు,హాజరు,సౌకర్యాలపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించారు.తల్లిదండ్రుల సూచనలు, అభిప్రాయాలను ఉపాధ్యాయులు సేకరించారు.



## చిట్టెంపాడులో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.డిసెంబర్,తేది 5**

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, చిట్టెంపాడు ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. చిన్నబ్బాయి ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి,విద్యార్థుల హాజరు, చదువులో పురోగతి,సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలపై తల్లిదండ్రులతో చర్చ జరిగింది.పాఠశాల అభివృద్ధికి అందరూ కలిసిపనిచేయాలని ప్రధానోపాధ్యాయులు చిన్నబ్బాయి కోరారు.ఈ సమావేశంలో పాఠశాల చైర్మన్ జె. ప్రదీప్ కుమార్,సర్పంచ్ ఎన్.నూకాలమ్మ,మాజీ స్కూల్ చైర్మన్ ఎం.చిన్నబ్బాయి,కూటమి నాయకులు పాల్గొని పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించనున్నట్టు తెలిపారు.

## ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల-తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

### మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 5:**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 24,25 వార్డు లలో గల ప్రభుత్వ మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రులు-ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశంలో మాచర్ల పట్టణ టిడిపి 25వ వార్డు ఇంచార్జ్ - దొడ్డా.చందు , 24వ వార్డు ఇంచార్జ్- కోమటి.వీరు, స్కూల్ ప్రిన్సిపాల్ బాలు నాయక్ , కబీర్ మాస్టార్ , తోటి ఉపాధ్యాయులు, విద్యా కమిటీ ఛైర్మన్, వార్డు, గ్రామ నాయకులు మారుతి, శేఖర్, లక్ష్మణ్ (జనసేన ), విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులు అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనందదాయకం మంత్రి మండిపల్లి - ఇలాంటి కార్యక్రమాలు విచ్ఛిన్న శక్తులకు చెంపపెట్టు





**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 5**

భిన్నత్వంలో ఏకత్వం దేశ ప్రగతికి సోపానమని, ఐకమత్యమే మహాబలం, హిందూ ముస్లిం ఐక్యతతోనే దేశాభివృద్ధి సాధ్యమనే లక్ష్యంతో ఆనమయ్య జిల్లా, రాయచోటికి చెందిన ముస్లిం మైనార్టీ సోదరుల అధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని మణికంఠ గిరి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద మాల ధారణ ధరించిన 700మంది అయ్యప్పస్వాములకుభిక్షకార్యక్రమాన్నినిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవాణా, యువజన క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. వీరికి ఆలయ కమిటీ నిర్వాహకులు, గురు స్వాములు ఘనంగా స్వాగతం పలికారు. అతిథులుగా హాజరైన వారికి స్వామి వారి దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో గురుస్వాములు బసిరెడ్డి, సురేష్, జయశంకర స్వాములను దుశ్శాలువతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. అదేవిధంగా అతిథులుగా హాజరైన వారిని కూడా అయ్యప్ప స్వాములు ఘనంగా సన్మానించి, అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని వీరు ప్రారంభించారు.

**ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ**

కఠినమైన, దీక్ష నియమములతో అయ్యప్ప స్వామి మాలధారణధరించడంచాలాఅభినందనీయమన్నారు . ప్రతి ఒక్కరు కూడా కుల, మతాలకతీతంగా సోదరుల వలె కలిసి మెలగాలన్నారు. ఒకరి సాంప్రదాయాలను ఒకరు గౌరవించుకుంటూ సాంప్రదాయ పండుగలను నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని, దాతల సహకారంతో అయ్యప్ప స్వామి ఆలయాన్ని ఏర్పాటు చేసి మాల ధారణ ధరించిన స్వాములకు వసతి సౌకర్యాలతో పాటు బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న ఆలయ నిర్వాహకులకు ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డితో పాటు మైనార్టీ సోదరులు అన్వర్, గోల్డ్ ఖాదర్ బాషా, మహమ్మద్ బేగ్, అబ్దుల్ రహిమాన్, చింది మహబూబ్ బాష, అమానుల్లా, చికెన్ ఎజాస్, స్టోర్ ఎజాస్, సుభాహన్, జలాల్, నిజాం, తంజీర్, నిసార్, పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు తదితరులు హాజరయ్యారు....

## విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకే మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశం:ఏపీ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్.. పాఠశాలలో పాల్ ల్యాబ్ సెంటర్, ప్రారంభోత్సవం చేసిన ట్రైకార్ చైర్మన్.

**ఏలూరు జిల్లా,పోలవరం మండలం,డిసెంబర్ 6**

**జన సముద్రం న్యూస్ ( ప్రతినిధి సురేష్)**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపరిచేందుకు పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు ఎంతగానో దోహదం చేస్తాయని ఏపీ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్ అన్నారు . పోలవరం మండలం గూటాల జిల్లా పరిషత్ హైస్కూల్ లో పాఠశాల హెచ్ఎం జి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం పండుగ వాతావరణంలో జరిగిన మెగా పిటిఎం - 3.0 కార్యక్రమంలో ఏపీ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్ పాల్గొని పాఠశాలలో పాల్ ల్యాబ్ సెంటర్ నుప్రారంభించారు.

అనంతరం పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, సైన్స్ ల్యాబ్ ను సందర్శించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

విద్యావ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిందని, వాటిని అందిపుచ్చుకుని విద్యార్థులు ఉజ్వల భవితను సాధించాలన్నారు. .

తమ పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని ప్రతీ తల్లితండ్రులుతెలుసుకునివాటినిమెరుగుపరచుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత స్థాయిని సాదించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలన్నారు.





ఏ సబ్జెక్టులలో ఏ విద్యార్థి వెనుకబడి ఉన్నాడో తెలుసుకుని, వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు.

తల్లితండ్రులు తమ పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడుతెలుసుకుని,వాటినిమెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులతో చర్చించేందుకు పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు మంచి వేదికని అన్నారు. పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు మంగిన కొండ , ఐటీడీపీ మండల అధ్యక్షులు కోడిశ్రీనివాసు, సొసైటీ అధ్యక్షులు పూడి వెంకట్రావు, మాజీ మండల అధ్యక్షులు పాపోలు గణపతి రత్తయ్య, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, ఎస్ఎంసి చైర్మన్ చిక్కిరెడ్డి అప్పన్నదొర,నాయకులు,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనపర్తి జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో అభివృద్ధి నాలుగు కొత్త సదుపాయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**జనసముద్రంన్యూస్:అనపర్తి,కర్రిదుర్గారెడ్డి, డిసెంబర్:05**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తిలో ద్వారంపూడి బుల్లమ్మయి జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లోవిద్యారంగఅభివృద్ధికిమరోముందడుగుగా నాలుగు ప్రాధాన్యమైన సదుపాయాలను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ) పథకం ద్వారా 23.10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన లైబ్రరీ భవనాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు.

అంతే కాకుండా అదే పథకం ద్వారా 7.16 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన పిఎ ఎల్ ల్యాబ్ ను కూడా ఆయన ప్రారంభించారు.విద్యార్థుల భద్రతా దృష్ట్యా ఐటీసీ & 1977-78 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సహకారంతో 9 లక్షల రూపాయలతో నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, అనంతరం కెమిస్ట్రీ ల్యాబ్‌ను ప్రారంభించి పాఠశాల అభివృద్ధి పై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం,అనపర్తి మండలం,అనపర్తిటౌన్‌కుచెందినకూటమినాయకులు ,కార్యకర్తలు,తెలుగు మహిళలు పాల్గొన్నారు.









## ఘనంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్

**జీలుగుమిల్లి డిసెంబర్ 06,**

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**

లక్ష్మీపురం ఎంపీయుపీ స్కూల్‌లో శుక్రవారం మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులభవిష్యత్తు రూపుదిద్దడంలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయులసమన్వయంకీలకమనిప్రధానోపాధ్యాయులుమొడియంవెంకటేష్ఈసందర్భంగాపేర్కొన్నారు.ఉదయం తల్లిదండ్రుల కోసం కబడ్డీ, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయగావారు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమావేశానికి దర్భగూడెం సర్పంచ్ సున్నం ఉషారాణి అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న రంగంలో విజయం సాధించాలంటే కృషి, పట్టుదల అవసరమని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకుని అన్ని సబ్జెక్టుల్లోనూ నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. టిడిపి సీనియర్ నాయకులు అక్కిశెట్టి బలరాం మాట్లాడుతూవిద్యార్థుల శారీరక-మానసిక వికాసానికి తల్లిదండ్రుల ఆత్మీయ కలయిక ఎంతో దోహదపడుతుందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులవిద్యాప్రణాళిక విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఎస్. భువనకుమారి, వైస్ చైర్మన్ కె. రామారావు, పి. వెంకటేశ్వరరావు, పి. కృష్ణ, ఎంపీటీసీ సున్నం సురేష్,డాక్టర్‌బి.మణికంతేశ్వరరావు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# తల్లిదండ్రుల. ఉపాధ్యాయుల. ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న గాలివీడు సురేంద్రారెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 5**

రామాపురం మండలం రామాపురం నందు కల ఏపీ మోడల్ స్కూల్ నందు ఈరోజు జరిగిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో

రామాపురం మండలం ఎంపీడీవో జాషువా మాట్లాడుతూ పిల్లలపై టీచర్లకు ఎంత బాధ్యతతో తల్లిదండ్రులకు కూడా అంత బాధ్యతగా మెలగాలని పిల్లలు ఎలా చదువుతున్నారు ఏం చేస్తున్నారు అని తల్లిదండ్రులు శ్రద్ధగా చూసుకోవాలని అది వారి బాధ్యత హలో పిల్లను శ్రద్ధగా చదివించాలి మంచి ఫలితాలను తెచ్చుకోవాలని పిల్లలకు ఆయన సూచించారు

ప్రిన్సిపాల్ శ్యామల గారు మాట్లాడుతూ పిల్లల పట్ల జాగ్రత్తగా వహించాలని మంచిగా చూసుకోవాలని వారి పిల్లల లాగే చూసుకోవాలని మంచి చదువు చెప్పించి వాళ్లను ఉన్నత శిఖరాలకు పంపాలని టీచర్లకు కోరారు పిల్లల పట్ల తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు

మండల టిడిపి అధ్యక్షులు మరియు సింగల్ విండో ప్రెసిడెంట్ అయినటువంటి గాలివీటి సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ

గవర్నమెంట్ స్కూల్ నందు ప్రైవేట్ స్కూలు కంటే అత్యధిక మెరుగైన వసతులను కూటమి ప్రభుత్వం అందిస్తుందనిఈఅవకాశాన్నిపిల్లలుచదును చేసుకొని బాగా చదువుకొని మంచి భవిష్యత్తు మెలగాలని







వారు ఎంతో ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని ఆయన కోరుకున్నారు

ఏపీమోడల్ స్కూల్ కమిటీ చైర్మన్. సి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ

గవర్నమెంట్ స్కూల్ నందు పిల్లలు బాగా

చదువుకొని మంచి పేరు తేవాలని నేటి బాలురే రేపటి పౌరులు అన్న వినాదంతో ముందుకు సాగాలని ఆయన కోరారు మరియు స్కూల్ నందు పిల్లలు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున వారికి క్లాస్ రూములు సరిపోవడం లేదు కావున వారికి నాలుగు రూములు మరియు భోజనం చేయుటకు వంటగది లేనందున వంటగది సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు

స్కౌట్ టీచర్ ప్రేమ సాగర్ గారు మాట్లాడుతూ

ఈ స్కూల్ నుండి 19 మంది పిల్లలను లక్నో కు తీసుకొని పోయి జంబో 19వ జాతీయ ఉత్సవాలకు పిల్లలను తీసుకుని పోయి శ్రద్ధగా తిరిగి తేవడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా ఎంఈఓ జయచంద్ర ప్రిన్సిపాల్ శ్యామల ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కిషోర్ కుమార్ అధ్యక్షుడు రామాపురం మండల టిడిపి అధ్యక్షుడు సొసైటీ ప్రెసిడెంట్ జి సురేందర్ రెడ్డి .ఏపీ మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి . టిడిపి యూనిట్ ఇంచార్జ్ సహదేవ రెడ్డి . బూత్ కన్వీనర్ దేవదర్శన్ రెడ్డి గారు. రామాపురం మండల డీలర్ సంఘం అధ్యక్షులు రమేష్.మరియుటీచర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలు పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని

ఈ సభను జయప్రదం చేశారు

# హనుమాన్ జంక్షన్ లో ఘనంగా జరిగిన తాడి రంగారావు జన్మదిన వేడుకలు





**హనుమాన్ జంక్షన్ :**
**డీసెంబర్ 5, జనసముద్రం ప్రతినిధి సురేష్**

సీనియర్ జర్నలిస్ట్,సీనియర్ ఫోటో గ్రాఫర్,లయన్ తాడి రంగారావు జన్మదిన వేడుకలు శుక్రవారం హనుమాన్ జంక్షన్ నాగరాజు గార్డెన్స్ లో

హనుమాన్ జంక్షన్ ఫోటో గ్రాఫర్స్&వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చక్రపాణి విజయ్ కుమార్,ట్రెజరర్ గంటా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్య ప్రసాద్ మాట్లాడుతూ తన రంగంలో తాను రాణించటమే కాకుండా అయనకంటూ ఒక ప్రత్యేకతను

ఏర్పరచుకున్న రంగారావు అభినందనీయడని అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ మేడేపూడి రాజా మాట్లాడుతూ మా అందరికి పెద్దగా పెద్ద మనసుతో అందరికి తలలో నాలుకలా ఉంటారన్నారు.అందుకే అయనంటే మాకందారకు అభిమానమన్నారు. సీనియర్జర్నలిస్ట్ చలమలశెట్టి శ్యామ్ మాట్లాడుతూ అందరికి ఆప్తుడుగా,అజాత శత్రువుగా ఉన్న ఆయన అడుగుజాడల్లో ఉన్న మాకు తల్లి తండ్రి గుర్తుకు వస్తారన్నారు.

అసోసియేషన్ ప్రెసిడెంట్ చక్రపాణి విజయ్ కుమార్ రంగారావు పై రచించి రూపొందించిన సాంగ్ ను ఈ సందర్భంగా విడుదల చేశారు.

ప్రత్యేకంగా రూపొందించిన నిలువెత్తు చిత్రాన్ని బహుకరించారు. ఉల్లాసంగా ఉత్సాహంగా సాగిన ఈ కారక్రమంలో ఇంకా కాకుల శ్రీనివాస రావు,ముప్పాళ్ళ కిరణ్ కుమార్,తోట శ్రీనివాసరావు, యనమదల ఈశ్వరతేజ, తాడి నాగేశ్వరరావు, ముల్లంగికుమార్, లయన్ కళ్ళేపల్లి నారాయణరావు, గార్లపాటి రాజేశ్వరరావు, వేల్పూరి రంగబాబు, తొమ్మండ్రు రమేష్,తొమ్మండ్రు సతీష్ వర్మ,అంబళ్ళ వెంకట రంగారావు,మోగంటి కొండ,కొప్పుల మహేష్ కుమార్, తవ్వా సురేష్, దాసరి

కళ్యాణ్,కోలపల్లి మల్లేశ్వరరావు,వీర్ల జోజిబాబు, నవులూరి సతీష్ కుమార్,కె.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : యార్లగడ్డ





**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్**

ప్రజా సమస్యల పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యార్లగడ్డ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని నిర్దిష్టగడువులోగాపరిష్కరించాలనిఅధికారులుఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో గన్నవరం నియోజకవర్గం రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉందని అధికారుల మంచి పనితీరు వల్లే ఇది సాధ్యమైంది అన్నారు అధికారుల పనితీరు వల్లే సాధ్యమైందన్నారు.

ప్రతి వారం నిర్వహించే ప్రజాదర్బార్ల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని అధికారులు హెచ్చరించారు.

సమస్యల పరిష్కారంలో రెండో స్థానం నుంచి మొదటి స్థానానికి చేరుకునేందుకు అధికారులు

అందరూసమన్వయంతోపనిచేయాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చిరుమామిళ్ల సూర్యం, గ్రామ సర్పంచి లక్ష్మీ మౌనిక, టిడిపి నాయకులు దొంతు చిన్న, జాస్తి విజయభూషణ కుమార్, అన్నే హరికృష్ణ, జనసేన నాయకులు చిమట రవి వర్మ, తాసిల్దార్ శివరావుతాసిల్దార్ శివరావు, ఎండిఓ స్వర్ణలత తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉప ఆలయాల ఉత్సవాల నిర్వహణపై ద్వారక తిరుమల దేవస్థానం చిన్నచూపు ?

**జనసముద్రం న్యూస్ ,డిసెంబర్ 5**
**ఏలూరు జిల్లా ప్రతినిధి టి రమేష్**

పవిత్ర పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పరిధిలోని ఉప ఆలయాల ఉత్సవాల నిర్వహణ పట్ల దేవస్థానం అధికారులు చిన్న చూపు చూస్తున్నారని భక్తుల నుండి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దేవస్థానం పరిధిలోని స్థానిక ఉప ఆలయాలైన,చెరువు వీధిలోని వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయం అమ్మవార్లను గ్రామోత్సవ షష్టి ఉత్సవాలు గత నెల 23 నుండి 29 వరకు నిర్వహించారు.

ఉత్సవాల సందర్భంగా స్వామివారిని, అమ్మవార్ల గ్రామోత్సవాన్ని భక్తులకు తెలియపరచలేదని స్వామి వారి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామోత్సవానికి నెమలి వాహనంపై తీసుకు వస్తున్న సమాచారాన్ని, ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను భక్తులకు ప్రకటన రూపంలో గానీ, మైక్ ద్వారా ప్రచారం గాని తెలియపరచక పోవడంతో స్వామి వారి భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొనలేకపోయామని వాపోతున్నారు.

స్వామివారి భక్తులు అనుకున్నంతగా ఘనంగా ఉపాలయల ఉత్సవాలతో పాటు, షష్టి ఉత్సవాలు నిర్వహించడం లేదని స్వామి వారి భక్తులు వ్యాఖ్యానిస్తున్నారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి ఉత్సవాల సందర్భంగా స్వామివారిని, అమ్మవార్లను నెమలి వాహనంపై గ్రామోత్సవానికి తీసుకు వస్తున్న సమయంలో గ్రామంలోని భక్తులు ఎవరికీ కూడా స్వామివారు గ్రామోత్సవానికి వస్తున్నారు.అన్న విషయం తెలియపరచలేదని

విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్వామివారిని పురవీధులలో ఊరేగింపులో ఎటువంటి ఆధ్యాత్మిక భజనలు, కోలాటాలు, అలంకరణలు వివిధ దేవీ,దేవతల వేషధారణలు ఊరేగింపులో ఏర్పాటు చేయలేదని,స్వామి వారి భక్తుల నుండి ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.



ఆదాయం తక్కువగా ఉన్న ఉప దేవాలయాలను నిర్వహణను,ఉత్సవాలను దేవస్థానం అధికారులు, కార్యనిర్వహణాధికారి, చిన్నచూపు చూస్తున్నారు అని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చిన్న చిన్న దేవాలయాల్లో కూడా కమిటీలు ఏర్పాటుచేసి, ఉత్సవాలను,ఊరేగింపు కార్యక్రమాలు ఎంతో వైభవంగా చేస్తున్నారని, సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంకు ఉపాలయాలను దేవస్థానం చిన్నచూపు చూపుతోందని సర్వత్రా భక్తుల నుండి వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దేవస్థానం అధికారులు,పాలకవర్గం ఉప ఆలయాల

ఉత్సవాలను ముందస్తుగా భక్తులకు తెలియపరచి, ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని స్వామివారి భక్తులు కోరుచున్నారు.

# ఘనంగా ఆత్మీయ సమావేశం



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 5 ద్వారకాతిరుమల.**

ద్వారకా తిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మెగా పేరెంట్స్, టీచర్స్ జిల్లా పరిషత్ హైస్కూల్లో మీట్ 3.0 కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పీటీసీ శ్యామ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ద్వారా విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు వివరించేందుకు వీలు కలుగుతుందన్నారు .మండల పరిషత్ పర్యవేక్షకులు వెంకట రావు ,గ్రామ సర్పంచ్ ఎర్రగోల్ల రజినీ,పంచాయతీ రాజ్ ఏ ఈ వెంకటేశ్వర రావు ,గ్రామ ఎంపీటీసీ సభ్యులు కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్ రావు , గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు ,మండల ఐ టి డి పి అధ్యక్షులు ఏపూరి కిషోర్ , సీనియర్ నాయకులు ఆచంట సత్యనారాయణ, మండ్రాజు ప్రభాకర్ ,గ్రామ యువత నాయకులు,పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులకు విన్నపం



**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 5**

– కారంపూడి పట్టణం లోని వినుకొండ రోడ్డు లో ప్రమాదకరం గా ఉన్న విద్యుత్ వైర్లు సరిచేయండి : ఉప్పలపాటి శివమురళి

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని వినుకొండ రోడ్లో విద్యుత్ వైర్లు ప్రమాదంగా ఉన్నాయి.

విద్యుత్అధికారులకుపలుమార్లుచెప్పినా పట్టించుకోవటం లేదు. విద్యుత్ వైర్లు చాలా తక్కువ హైట్ లో ఉన్నా గాని, గాలికి అటు ఇటు ఊగుతున్న గాని పట్టించుకోవట్లేదు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఇక్కడ ఒక నీళ్ళ ట్యాంక్ ఉంది. ఆ ట్యాంక్ దగ్గరికి అందరూ నీళ్లు పట్టుకోవడానికి వస్తారు. పిల్లలు స్కూల్ కి వెళ్తుంటారు, పోతుంటారు. కొత్త లైన్ వేశారు కానీ కనెక్షన్ ఇచ్చి పాత కనెక్షన్ తీయలేదు, తీగలు దానికే ఉన్నాయి. చూడటానికే చాలా ప్రమాదకరంగా ఉంది. దయచేసి విద్యుత్ అధికారులు అందరూ తెలుసుకొని మా వినుకొండ రోడ్డు లోని వైర్లు తొలగించి ప్రమాదం జరిగే లోపు దీన్ని గమనించి ఆ పాత లైన్లు తీసివేసి ప్రమాదం జరగకుండా చేయగలరని, ప్రమాదం జరిగిన తర్వాత ఏదీ తిరిగి రాదని అన్నారు.

# ఘనంగా ఆత్మీయ సమావేశం




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 5 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల ఎంపీఎంపీ స్కూల్ లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్3.0కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

తల్లితండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం కార్యక్రమం లో యువ నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్ పాల్గొని పిల్లల కు స్వీట్స్ మరియు ఫ్రూట్స్ అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు కష్టాన్ని గుర్తుపెట్టుకుని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు . విద్యార్థులు జనరల్ నాలెడ్జ్ పెంచుకోవాలని తద్వారా పోటీ పరీక్షల్లో పాల్గొనడం సులభతరంగా ఉంటుందన్నారు. ప్రధాన ఊపాధ్యయురాలు స్కూల్ లో కొన్ని సమస్యల గురించి అడగగా ఆయన వెంటనే స్పందించి పనులు చేపిస్తానన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత తెలుగుదేశం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పాకనాటి శేషబాబు , వార్డ్ సభ్యులు బొండాడ సత్తిబాబు , పిల్లల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# చింతపల్లిలో పర్యటించిన టిడి జనార్ధన్..!





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 05**

మండల పరిధిలోని చింతపల్లి గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పోలిట్ బ్యూరో సభ్యులు టిడి జనార్దన్ పర్యటించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరు అంజయ్య నూతన గృహప్రవేశం సందర్భంగా వారి ఇంటికి వెళ్ళి కొద్దిసేపు గడిపారు . అనంతరం శివరామయ్య, సాంబశివరావు గృహాలకు వెళ్లి, కుటుంబ సభ్యులను పలకరించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..

జగన్ ఇప్పటికైనా మారకుంటే జీవితాంతం ప్రతిపక్షంలోనే కూర్చుంటారని విమర్శించారు. ఆయన మాయమాటలు నమ్మి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరని చెప్పారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రతిష్ట భ్రష్టు పట్టించిన వ్యక్తి జగన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 5 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల లో మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ 3.0 ఎంతో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో కూటమి నాయకులు పాల్గొని పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ కేవలం ప్రైవేటు పాఠశాలలో ఉండే పేరెంట్స్ టీచర్ మీటింగ్ ను ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయడం అభినంద నీయమన్నారు. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మంత్రి లోకేష్ చేస్తున్న కృషిని ప్రశంసనీయమన్నారు. అనంతరం అక్కడ ఉన్నటువంటి సమస్యలు తెలుసుకుని వాటిని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు దృష్టికి తీసుకొనివెళ్లి సమస్యలను పరిష్కారం చేస్తానని చెప్పారు .హెచ్ఎం ఎం సరళ వాణి అక్కడ రానున్న రోజులలో 10వ తరగతికి గదులు అవసరం అని చెప్పగా వెంటనే స్పందించి కూటమి నాయకులు ఆ విషయం ఎమ్మెల్యే దృష్టిలో పెట్టి త్వరితగతిన పూర్తయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం పిల్లల కు తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు భోజనం ఏర్పాటు చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ద్వారకా తిరుమల సర్పంచ్ కుంటం స్వర్ణలత , గోపాలపురం నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ,ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, (బద్రి ) క్లస్టర్ ఇంచార్జ్ గోరంట్ల చంద్రశేఖర్ , గ్రామ టిడిపి ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళు, జనసేన పార్టీ అధ్యక్షులు కోట అంజిబాబు, బిజెపి అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు, టీడీపీ ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు యూనిట్ ఇంచార్జ్ రావిపాటి వెంకటేశ్వరరావు, బూత్ ఇంచార్జ్ బొండాడ స్వామి , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram